# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ — జన శ్రేయస్సే మా బాధ్యత



**విలేకరులు కావలెను**

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 228, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం -13 - డిసెంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## రైతుకు బేడీలు వేసిన ఘటనను హైకోర్టు సుమోటోగా తీసుకోవాలి



- రేవంత్ రెడ్డి జైపూర్‌లో విందులు, వినోదాలతో జల్సాలు చేసుకుంటున్నారని విమర్శ
- గిరిజన రైతును జైల్లో ప్రాణాపాయస్థితిలో ఉన్నారని ఆవేదన
- రైతుకు ఛాతినొప్పి వస్తే వైద్యం విషయంలో అలసత్వం వహించారని ఆగ్రహం

## సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న వైఎస్ జగన్

మరికొన్ని రోజుల్లో క్రిస్మస్

మేనత్తతో కలిసి సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జగన్


సందడిగా వైసీపీ ప్రధాన కార్యాలయం





తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వైఎస్ జగన్ కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ జగన్ మేనత్త వైఎస్ విమలమ్మ, వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ బి.జాన్ వెస్లీ, పాస్టర్ టి.ఎస్.ఆర్ ప్రసాద్ రెడ్డి (కవితం), పాస్టర్ జీవన్ కుమార్ (ఏపీపీఎఫ్, ఏలూరు), బిషప్ రెబ్బ ఇమ్మాన్యుయేల్ (రేపల్లె), రెవరెండ్ వి.కే.జేమ్స్ కుంపట్ల (ఏడిఎఫ్, విశాఖపట్నం), రెవరెండ్ ఎన్.ఐ.సోలోమన్ రాజు (వరల్డ్ విజన్, అవనిగడ్డ), రెవరెండ్ డి.రాజశేఖర్ (ఎన్‌బిఎమ్, నెల్లూరు), రెవరెండ్ ఎం.సుధాకర్ పాల్ (సీఎంసీ, వైజాగ్), రెవరెండ్ విజయ్ కిషోర్ (కడప), రెవరెండ్ మనోజ్ బాబు (తణుకు), బిషప్ శ్రావణ్ కుమార్ (కోనసీమ జిల్లా), పాస్టర్ శ్రావణ్ (తూర్పు గోదావరి), పాస్టర్ గెరా హనోక్ (ఏఐసీసీ ప్రెసిడెంట్), బ్రదర్ కమలాకర్ (ఏఐసీసీ, విజయవాడ), పాస్టర్ కే.ఎలిషా (గణపవరం), పాస్టర్ జాషువా మూర్తి (విజయవాడ), పాస్టర్ మోజెస్ (విజయవాడ), జేసు రత్నాకర్ (మెజిస్ట్రేట్, గుంటూరు), బ్రదర్ వై.ప్రసాద్ బాబు (విశాఖపట్నం) పాల్గొన్నారు.

## నాలెడ్జి ఎకానమీలో తెలుగు విద్యార్థులు నెం.1గా నిలవాలి



- మానవ వనరుల శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష
- అంతర్జాతీయ విద్యాసంస్థలకు దీటుగా కరిక్యులమ్ లో మార్పులు చేయాలని సూచన
- కలెక్టివ్ టీమ్ బిల్డింగ్ తో విద్యారంగ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని నిర్దేశం

అమరావతి : నాలెడ్జి సొసైటీ మన ప్రభుత్వ లక్ష్యం... ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు అధి కారులంతా చిత్తశుద్ధితో పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. మానవ వనరుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడారు. "ఆన్ లైన్, ఆఫ్ లైన్ మిగతా..2లో

## ఛత్తీస్ గఢ్ లో మరోసారి కాల్పుల మోత...
## 12 మంది మావోయిస్టుల మృతి



అబూజ్ మడ్ అటవీప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్

భద్రతా బలగాలకు ఎదురుపడిన నక్సల్స్

మావోయిస్టులకు మరోసారి తీవ్ర నష్టం

కొనసాగుతున్న యాంటీ నక్సల్ ఆపరేషన్

## 60 ఏళ్లలో సాధించలేనిది..
## రెండు దశాబ్దాల్లో సాధించాం: కేంద్ర మంత్రి



న్యూఢిల్లీ :భారత అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గత దశాబ్ద కాలంలో 2014లో 4,780 మెగావాట్ల నుంచి 2024 నాటికి 8,081 మెగావాట్లకు చేరుకుందని కేంద్ర అణుశక్తి శాఖ మంత్రి జితేంద్ర సింగ్ బుధవారం లోక్‌సభలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2031-32 నాటికి అణుశక్తి సామర్థ్యం మిగతా..2లో

## అదంతా మోదీ క్రెడిటే.. భారత ప్రధానిపై
## రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసలు...



న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో.. భారతదేశం సాంకేతికత, మౌలిక సదుపాయాలు, డిజిటల్ ఆవిష్కరణలతో సహా అనేక రంగాలలో గణనీయమైన పురోగతిని సాధించింది. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా.. మిగతా..2లో

## 'వన్ నేషన్ - వన్ ఎలెక్షన్'కు కేంద్ర కేబినెట్ ఆమోదం




- మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం
- జమిలికి ఆమోదముద్ర వేసిన కేబినెట్
- ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టే అవకాశం

# మార్పు మొదలైంది..
# గత ఆనవాళ్లు కనిపించకూడదు: చంద్రబాబు

## ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీసిన వారిని క్షమించొద్దు

రాష్ట్రంలో నెలకొన్న చీకట్లు నెమ్మది నెమ్మదిగా తొలగిపోతున్నాయి

కలెక్టర్ సదస్సు తొలిరోజు ముగింపు సందర్భంగా ఆయన సుదీర్ఘ ఉపన్యాసం

గత వైసీపీ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల పైనే అప్పులు, బకాయిలు మిగిల్చి వెళ్లిందని సీఎం చంద్రబాబు

రెండేళ్ల పాటు రాష్ట్రానికి(2026 వరకు) వచ్చే నిధులను ముందుగానే వాడేసిందని ఆగ్రహం వ్యక్తం




న్యూఢిల్లీ : రాష్ట్రంలో మార్పు మొదలైందని సీఎం చంద్రబాబు అన్నారు. అమరావతిలోని సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ సదస్సు తొలిరోజు ముగింపు సందర్భంగా ఆయన సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన సంచలన వ్యాఖ్యలు కూడా చేశారు. రాష్ట్రంలో నెలకొన్న చీకట్లు నెమ్మది నెమ్మదిగా తొలిగిపోతున్నాయని.. తెలిపారు. ఇప్పుడిప్పుడే సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని.. ఇక, రాష్ట్రాన్ని నడిపించడం సులభంగానే ఉంటుందన్నారు.

## ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు, ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు: నారా లోకేశ్




- అమరావతిలో జిల్లా కలెక్టర్లతో సమావేశం
- హాజరైన మంత్రి నారా లోకేశ్
- జీరో డ్రాపవుట్స్, ఎన్ రోల్ మెంట్ పై దృష్టి సారించాలని వెల్లడి
- మధ్యాహ్న భోజనం, హాస్టల్ మెస్ నాణ్యతకు చర్యలు తీసుకోవాలని స్పష్టీకరణ

## మోహన్ బాబుకు రాజాసింగ్ కీలక సూచన



- జర్నలిస్టుపై మోహన్ బాబు దాడి చేసిన ఘటనపై రాజాసింగ్ స్పందన
- ఇంటి గొడవలు ఇంటికే పరిమితమైతే మంచిదన్న రాజాసింగ్
- గాయపడిన జర్నలిస్టును పరామర్శించాలని సూచన

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం

రాయలసీమ, దక్షిణ కోస్తాలో వర్షాలు



అమరావతి: బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కారణంగా రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. దీనిపై రాష్ట్ర హోంమంత్రి అనిత స్పందించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అనిత అధికారులను ఆదేశించారు. ఘాట్ రోడ్లు, కొండచరియలు ఉండే ప్రాంతాల్లో ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల ప్రజలకు హెచ్చరిక సందేశాలు పంపాలని సూచించారు. కాగా, ఆగ్నేయ బంగాళాఖాతాన్ని ఆనుకుని నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం రాగల 24 గంటల్లో బలహీనపడుతుందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది.

# కేసీఆర్ ఓకే.. కేటీఆర్ నాట్ ఓకే..

స్పీచుల్లో ఆయన విసిరే చలోక్తులు, సామెతలు, ఆయన మాట తీరు అంటే ప్రజలకు ఎంతగానో ఇష్టం

కేటీఆర్ చేస్తున్న ఆరోపణలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధారాలతో సహా బయటపెడుతున్నది

కేసీఆర్ వారసత్వంతో కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చారు

ఇటీవల చాలాకాలం తరువాత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశం

కేటీఆరే బయటకు రావాలని జనం కోరుకుంటున్నారని స్పష్టం



హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తరువాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌజ్‌కే పరిమితం అయ్యారు. ఏడాది కాలంగా ఆయన ప్రజలకు దూరంగానే ఉంటున్నారు. కానీ.. ఆయన ఇమేజీ అయితే ఏ మాత్రం తగ్గలేదని తెలుస్తోంది. ఎందుకంటే కేసీఆర్ మిగతా..2లో

# ఛత్తీస్ గఢ్ లో మరోసారి కాల్పుల మోత...
# 12 మంది మావోయిస్టుల మృతి

హైదరాబాద్ : ఛత్తీస్ గఢ్ లో నక్సల్స్ కు మరోసారి భారీ నష్టం జరిగింది. ఇవాళ జరిగిన ఎన్ కౌంటర్ లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. నారాయణపూర్ జిల్లాలోని అబూజ్ మడ్ అటవీప్రాంతంలో భద్రతా బలగాలకు, మావోలకు మధ్య భీకర కాల్పులు జరిగాయి. నారాయణపూర్, దంతెవాడ, జగదల్ పూర్, కొం డగావ్ జిల్లాల్లో భద్రతా బలగాలు యాంటీ నక్సల్ ఆపరేషన్ లో భాగంగా కూంబింగ్ నిర్వహించాయి. ఈ నేపథ్యంలో, తెల్లవారుజామున 3 గంటలకు భద్రతా బలగాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. మావోయిస్టులు కాల్పులు జరపడంతో వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు కూడా కాల్పులు ప్రారంభించాయి. ఈ ఎన్ కౌంటర్ లో ఇప్పటిదాకా 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రాంతంలో యాంటీ నక్సల్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

# 60 ఏళ్లలో సాధించలేనిది..
# రెండు దశాబ్ధాల్లో సాధించాం: కేంద్ర మంత్రి

మొదటి పేజి తరువాయి

మూడు రెట్లు పెరిగి 22,480 మెగావాట్లకు చేరుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం తొమ్మిది అణు విద్యుత్ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని, అనేక ఇతర ప్రాజెక్టులు ప్రీ-ప్రాజెక్ట్ దశలో ఉన్నాయని, అణుశక్తి సామర్థ్యాన్ని విస్తరించడంలో భారత్ ముందు వరుసలో ఉందన్నారు. 10 అణు రియాక్టర్లకు పెద్దమొత్తంలో ఆమోదం, పెరిగిన నిధుల కేటాయింపులు, ప్రభుత్వ రంగ సంస్థలతో సహకారం, పరిమిత ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో సహా అనేక కార్యక్రమాల వల్ల అణు విద్యుత్ ఉత్పత్తి పెరిగిందన్నారు. గడిచిన 60 ఏళ్లలో సాధించలేనిది, గత రెండు దశాబ్ధాల్లో సాధించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, రక్షణ రంగం వంటి వివిధ రంగాలలో అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెరిగిందని ఆయన చెప్పుకొచ్చారు. అలాగే ఆయన థోరియంపై కూడా మాట్లాడారు. భారత్ దేశంలో 21 శాతం థోరియం నిల్వలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. భారత్ యురేనియంపై ఆధారపడం తగ్గించాలని చూస్తుందని.. అందుకే భవానీ ప్రాజెక్టు ద్వారా థోరియం నిల్వలను అన్వేషిస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు.గత 10 ఏళ్లలో భారతదేశం విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని రెట్టింపు అయినట్లు, 2031-32 నాటికి మూడు రెట్లు పెంచాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. 2031-32, 22,480 మెగావాట్లకు చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.2014 తర్వాత రాజకీయ నాయకత్వం అందించిన ఎనేబుల్ పరిసరాలు కీలకంగా మారినట్లు వెల్లడించారు.

# అదంతా మోదీ క్రెడిటే.. భారత ప్రధానిపై
# రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసలు...

మొదటి పేజి తరువాయి

భారత్ తన స్థానాన్ని పటిష్టం చేసుకుంది.. దీనంతటికీ.. మోదీ సర్కార్ తీసుకున్న నిర్ణయాలు కారణమని.. అందుకే భారత్ ప్రపంచంలోని శక్తివంతమైన దేశాల్లో ఒకటిగా నిలుస్తుందంటూ పలువురు విదేశీ నేతలు ప్రశంసలు కురిపిస్తున్నారు.. ఇదే విషయాన్ని స్వయంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ .. పలు వేదికలపై మాట్లాడటం ఆసక్తి రేపుతోంది.. ఇటీవల రష్యాలో జరిగిన కార్యక్రమంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం.. దార్శనికతను ప్రశంసించారు.. ఆయన మార్గదర్శకత్వంలో భారతదేశం తీసుకున్న ముఖ్యమైన అభివృద్ధి చర్యలను హైలైట్ చేయడంతోపాటు.. అదంతా మోదీ క్రెడిట్ అంటూ పేర్కొన్నారు.. తాను పిఎం మోదీ తరచూ మాట్లాడుతానని పేర్కొన్న పుతిన్.. 'మేక్ ఇన్ ఇండియా', ఆత్మ నిర్భర్ భారత్ వంటి ప్రధాని కార్యక్రమాల పట్ల ప్రశంసలు కురిపించారు.. దేశ అభివృద్ధికి అతని ముందున్న ఆలోచనా విధానాన్ని అభినందించారు. భారతదేశాన్ని సాంకేతికంగా అభివృద్ధి చెందిన భవిష్యత్తు వైపు నడిపించడంలో ప్రధాని మోదీ అంకితభావాన్ని నొక్కిచెప్పిన రష్యా అధ్యక్షుడు పుతిన్.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు.. యాదృచ్ఛికంగా, తను ప్రధానమంత్రి మోడీతో తరచుగా సంప్రదింపులు జరుపుతానని.. మేము అనేక విషయాలపై మాట్లాడుకుంటామని తెలిపారు.. వాస్తవానికి, మేక్ ఇన్ ఇండియా.. ఆయన చొరవ గొప్పది... అంటూ పేర్కొన్నారు. మోదీ భవిష్యత్తును చూసే వ్యక్తి.. మేము అతనితో ఈ అవకాశాల గురించి ఎల్లప్పుడూ మాట్లాడుతాము.. అలా ఉంటేనే సమగ్ర అభివృద్ధి సాధ్యం అంటూ పేర్కొన్నారు.ప్రపంచంలో భారతదేశం అద్భుతమైన వృద్ధిని గుర్తిస్తూ.. ప్రధాని మోదీ ఆర్థిక విధానాలను కూడా రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రశంసించారు. "భారత్‌ను ఈ అభివృద్ధి వైపు, అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించే దిశగా ప్రధాని ఎల్లవేళలా కృషి చేస్తున్నారు.. ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి" అంటూ పేర్కొన్నారు. "అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారతదేశం అత్యధిక వృద్ధి రేటును ప్రదర్శిస్తోంది.. ఇది మిమ్మల్ని అభినందించాల్సిన విషయం" అని పుతిన్ నొక్కిచెప్పారు.. ఆర్థిక విస్తరణ, సాంకేతిక ఆవిష్కరణలను నడపడంలో భారతదేశం సాధించిన విజయాన్ని ఎత్తిచూపారు. భారతదేశం డైనమిక్ గ్రోత్ మరియు హైటెక్ పరిశ్రమలపై వ్యూహాత్మకంగా దృష్టి సారించడం కోసం ఎక్కువగా గుర్తింపు పొందుతున్న తరుణంలో రష్యా అధ్యక్షుడి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అదనంగా, పుతిన్ నుంచి ఈ ప్రశంసలు రష్యా %-% భారతదేశం మధ్య పెరుగుతున్న ద్వైపాక్షిక బలాన్ని కూడా నొక్కి చెబుతున్నాయి. ముఖ్యంగా, 2014లో ప్రధాని మోదీ ప్రారంభించిన 'మేక్ ఇన్ ఇండియా' ప్రచారం.. భారత్‌ను గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. అంతేకాకుండా, ఈ చొరవ భారతదేశాన్ని స్వయం-ఆధారిత దేశంగా (ఆత్మనిర్భర్ భారత్) మార్చడంపై దృష్టి సారించింది.. చివరికి దేశం ఎగుమతులను ప్రపంచవ్యాప్తంగా పెంచడంతోపాటు గణనీయమైన వృద్ధిని సాధించింది..

# రైతుకు బేడీలు వేసిన
# ఘటనను హైకోర్టు సుమోటోగా తీసుకోవాలి

హైదరాబాద్ : లగచర్ల గిరిజన రైతుకు బేడీలు వేసిన ఘటనను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుమోటోగా తీసుకొని విచారణకు ఆదేశించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి జైపూర్‌లో విందులు, వినోదాలతో జల్సాలు చేసుకుంటూ చిందులు వేస్తున్నారని... ఇక్కడ రైతులకు బేడీలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల కేసులో నిందితుడు, రైతు ఈర్యా నాయక్‌ను ఛాతినొప్పి రావడంతో అతనిని సంగారెడ్డి జైలు నుంచి ఆసుపత్రికి తరలించారు. ఈ సమయంలో అతని చేతికి బేడీలు వేశారు.ఈ ఘటనపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన రైతులు జైళ్లలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి నిజంగానే హృదయం ఉంటే, గిరిజనుల పట్ల ప్రేమ ఉంటే రైతులపై పెట్టిన కేసులను రద్దు చేయాలని ఆదేశాలివ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు బేడీలు వేయడమంటే రేవంత్ రెడ్డి క్రూరమనస్తత్వానికి నిదర్శనమన్నారు. రైతుకు ఛాతినొప్పి వస్తే వైద్య సాయం అందించడంలో అలసత్వం చూపారని మండిపడ్డారు.ఈర్యా నాయక్‌తో పాటు రాఘవేంద్ర, బసప్ప ఆరోగ్యం కూడా బాగా లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే తమ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి ఆరోగ్య సమస్యలు ఉన్నాయన్నారు. గుండెపోటు వచ్చిన రైతును ప్రభుత్వం స్ట్రెచర్ మీదనో, అంబులెన్స్ మీదనో తీసుకు రావాల్సి ఉండగా బేడీలు వేసి తీసుకురావడం శోచనీయమన్నారు.ద

# 'వన్ నేషన్ - వన్ ఎలెక్షన్'కు
# కేంద్ర కేబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ : జమిలి ఎన్నికల(వన్ నేషన్ - వన్ ఎలెక్షన్)కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జమిలికి ఆమోదముద్ర వేసింది. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. దేశంలో వేర్వేరుగా ఎన్నికలు జరుగుతుండటం... దేశ ప్రగతికి ఆటంకంగా పరిణమిస్తోందని ఎన్డీయే ప్రభుత్వం తొలి నుంచి వాదిస్తున్న సంగతి తెలిసిందే. జమిలి ఎన్నికలకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృ త్వంలో అత్యున్నత స్థాయి కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 18,626 పేజీల నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేసింది. తొలి దశలో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని... ఆ తరువాత 100 రోజుల్లో రెండో దశలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని కోవింద్ కమిటీ సిఫారసు చేసింది.

# మోహన్ బాబుకు
# రాజాసింగ్ కీలక సూచన



న్యూఢిల్లీ : జల్ పల్లిలోని తన నివాసం వద్ద ఒక జర్నలిస్టుపై సినీనటుడు మోహన్ బాబు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో గాయపడ్డ జర్నలిస్టు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు కూడా నమోదయింది. ఈ నేపథ్యంలో బీజేపీ గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందిస్తూ... మోహన్ బాబుకు కీలక సూచనలు చేశారు. కుటుంబ గొడవల నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకుందని రాజాసింగ్ చెప్పారు. మోహన్ బాబు కుమారుడు ఆహ్వానించడం వల్లే వారి నివాసంలోకి జర్నలిస్టులు ప్రవేశించారని అన్నారు. మీ కుటుంబ గొడవలు మీ ఇంటి వరకు పరిమితమయితే మంచిదని మోహన్ బాబుకు రాజాసింగ్ సూచించారు. ఇంటి సమస్యలను పబ్లిక్ లో పెట్టడం వల్లే ఇలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయని చెప్పారు. జర్నలిస్టుపై దాడి ఘటనను ఇలాగే వదిలేస్తే సమస్య మరింత తీవ్రమవుతుందని అన్నారు. మీ వైపు నుంచి పొరపాటు జరిగిందని గమనించి క్షమాపణలు చెప్పడం మంచిదని హితవు పలికారు. గాయపడిన జర్నలిస్టును పరామర్శించడం కూడా ఉత్తమమని అన్నారు. మీడియా ఒక వ్యక్తిని హీరో చేయగలదని... అదే సమయంలో జీరోగా కూడా చేస్తుందని చెప్పారు.

# షార్ట్ లిస్ట్ రెడీ.. సంక్రాంతికి విడుదల..!



హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఇప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి సహా మరో 11 మంది మంత్రులతోనే రేవంత్ సర్కార్ నడుస్తోంది. ఇంకా మరో ఆరుగురికి కేబినెట్‌లో అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతీ సారి క్యాబినెట్ విస్తరణ జరుగుతుందని బాగా ప్రచారం జరిగింది. కానీ ఇతర రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ హైకమాండ్ ఆదిశగా అడుగులు లేయలేదు. కొత్త యేడాదిలో సరికొత్త జోష్‌తో తెలంగాణ ప్రభుత్వాన్ని నడిపిస్తానని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సీఎం ప్రకటనకు తగినట్టుగానే సంక్రాంతిలోపే కేబినెట్ విస్తరణ కోసం తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తోంది. ఇప్పటికే ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ కూడా ఫోకస్ పెట్టింది. దీంతో తెలంగాణ కాంగ్రెస్ రాజకీయం ఢిల్లీకి చేరింది. కేబినెట్‌లో కొత్త ముఖాల జాబితా షార్ట్ లిస్ట్ చేసుకుని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో అధిష్టానం ముందు ఉంచారు. ఇప్పటికే రాహుల్ గాంధీని కలిసి కేబినెట్ విస్తరణపై చర్చించారు. తమ అనుచరులకు కేబినెట్ బెర్తులు ఇవ్వాలని అటు రేవంత్ రెడ్డి, ఇటు భట్టి విక్రమార్క పార్టీ హైకమాండ్‌కి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.. అయితే.. దీనిపై మళ్లీ రాహుల్ గాంధీతో చర్చించి ఫైనల్ గా నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం..సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో 11 మంది మంత్రులు ఉండగా ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మాత్రం ప్రాతినిధ్యం దక్కలేదు. ఎమ్మెల్యేల సంఖ్య ప్రకారం ఇంకా ఆరుగురు కొత్త వారికి కేబినెట్‌లో చోటుకి అవకాశం ఉంది. దీంతో కచ్చితంగా ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల వారికి కేబినెట్ విస్తరణలో బెర్త్ కచ్చితంగా దక్కే అవకాశం ఉంది. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాలకు మంత్రి పదవులతో పాటు మిగిలిన మరో రెండు పదవులు ఎవరికి ఏ జిల్లాకు దక్కుతాయనే ఉత్కంఠ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో నెలకొంది.అయితే.. కేబినెట్ విస్తరణలో మిగిలిన మంత్రి పదవుల భర్తీతో పాటు ఇప్పుడు మంత్రులకు ఉన్న శాఖలు మార్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కేబినెట్ విస్తరణతో పాటు ఇప్పటికీ ఖాళీగా ఉన్న డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ చీఫ్ విప్ పోస్టులను కూడా భర్తీ చేస్తారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా సీఎం, డిప్యూటీ సీఎం ఢిల్లీ టూర్ల నేపథ్యంలో సంక్రాంతి నుంచి పూర్తి సైన్యంతో సీఎం రేవంత్ రెడ్డి పాలన పరుగులు పెట్టించనున్నారని కాంగ్రెస్‌లో జోష్ కనిపిస్తోంది..

# మార్పు మొదలైంది..
# గత ఆనవాళ్లు కనిపించకూడదు: చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

విధ్వంసం జరిగిన రాష్ట్రంలో పాలన సాగించాలంటే ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల పైనే అప్పులు, బకాయిలు మిగిల్చి వెళ్లిందని సీఎం చంద్రబాబు చెప్పారు. అంతేకాకుండా.. రెండేళ్ల పాటు రాష్ట్రానికి(2026 వరకు) వచ్చే నిధులను ముందుగానే వాడేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తవ్వుతున్న కొద్దీ గత ప్రభుత్వ లోపాలు కనిపిస్తూనే ఉన్నాయన్నారు. విధ్వంసం తాలూకు ఆనవాళ్లు ఇప్పటితో పోయేలా లేవని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగానికి జీతాలు ఇవ్వలేని పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించామన్నారు. సంక్షేమం-అభివృద్ధి వైపు వేగంగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. దేన్నీ వదల్లేదు.. గత పాలకులు రాష్ట్రంలో దేన్నీ వదల్లేదని.. అన్నింటినీ ధ్వంసం చేశారనిసీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోర్టులు, సెజ్‌లు కూడా కబ్జా చేశారని అన్నారు. అయితే.. కూటమి సర్కారు వచ్చాక అన్నింటినీ ఒకొక్కటిగా సరిదిద్దుతున్నామన్నారు. రహదారుల నిర్మాణం నుంచి పలు ప్రాజెక్టుల దాకా - పీ-4 - పాలసీ, జీరో పోవర్టీ, ఉద్యోగాలకల్పన, జనాభావృద్ధి, జల సంరక్షణ, వ్యవసాయంలో పెట్టుబడి తగ్గించడం, రైతులకు లాభాలు పెంచడం.. తదితర అంశాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్టు వివరించారు. కూకటి వేళ్లతో సహా తొలగించండి : ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వ ఆనవాళ్లు ఎక్కడా కనిపించ కూడదని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో భూ అక్రమాలు, లిక్కర్ మాఫియా, ఇసుక దోపిడీ, గంజాయి సాగు, డ్రగ్స్ సరఫరా, ఎర్రచందనం స్మగ్లింగ్, రేషన్ బియ్యం విదేశాలకు అక్రమ రవాణా.. ఇలా అన్ని మూలాల్లోకి మాఫియా వెళ్లిపోయిందన్నారు. ఇప్పుడు వాటిని కూకటి వేళ్లతో సహా తొలిగించాలని దిశానిర్దేశం చేశారు. - ఎక్కడా గత ప్రభుత్వ పాలనకు సంబంధించిన ఆనవాళ్లు కనిపించకూడదు. ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీసిన వారిని క్షమించొద్దు%--% అని తేల్చి చెప్పారు. ఈ సమయంలో సమావేశ మందిరం నిశ్శబ్దం అయిపోవడం గమనార్హం. అందరూ మౌనంగా నిశ్చేష్టులై.. చంద్రబాబు వంకే చూస్తూ.. ఉండిపోయారు. అంటే.. చంద్రబాబు ఎంత ఆగ్రహంతో ఈ మాటలు అని ఉంటారనేది ఆలోచించుకోవచ్చు.

## ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు,
## ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు: నారా లోకేశ్

అమరావతి : గత ఐదేళ్లలో విద్యారంగాన్ని పట్టించుకోలేదని, రాబోయే ఐదేళ్లలో మౌలిక సదుపాయాలు, ఫలితాలపై దృష్టిసారించి ఏపీ మోడల్ విద్యావ్యవస్థ రూపకల్పనకు అధికారులంతా నడుంబిగించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సచివాలయంలో కలెక్టర్ల సమావేశంలో మానవవనరుల శాఖపై సమీక్షలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ రోల్ మెంట్ పెరగాలని, జీరో డ్రాపవుట్స్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "ప్రభుత్వ స్కూళ్లలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కు, ఎకడమిక్ ఫలితాలకు పొంతన ఉండటం లేదు. పారదర్శకమైన విధానాలతో మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలి. మౌలిక సదుపాయాలు, ఎకడమిక్ పెర్ఫార్మెన్స్ ను పొందుపరుస్తూ జిల్లాలవారీగా ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డులను అందజేస్తున్నాం. రాబోయే వంద రోజుల యాక్షన్ ప్లాన్ కు అనుగుణంగా అధికారులు దృష్టి సారించాలి. ముఖ్యంగా జిల్లా కలెక్టర్లు చిన్నారులకు అందించే మధ్యాహ్న భోజనంపై దృష్టి సారించాలి. పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారం అందజేసేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇందుకోసం లోకల్ మెనూతో మధ్యాహ్న భోజనం అందించే వెసులుబాటును కలెక్టర్లకు కల్పించాం. ఉన్నత విద్యలో కూడా హాస్టల్, భోజన సౌకర్యాలపై దృష్టిపెట్టాలి. ఇటీవల కాలంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. హాస్టళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, కనీస మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. ఇందుకోసం ప్రతివారం విద్యార్థులనుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునే విధానాన్ని చేపట్టాం. ఫీడ్ బ్యాక్ ఆధారంగా మెస్, సౌకర్యాల మెరుగుదలకు చర్యలు చేపట్టాలి. పాఠశాలలు, కళాశాలల్లో మత్తుపదార్థాల నివారణకు డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నాం. అన్ని స్కూళ్లు, కాలేజీల్లో ఈగల్ టీమ్స్, క్లబ్స్ ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలి. కేజీ టు పీజీ కరిక్యులమ్ ప్రక్షాళనను చర్యలు చేపడుతున్నాం. అపార్ ఐడీ విషయంలో కొన్ని సమస్యలు తలెత్తాయి. దీనివల్ల తల్లిదండ్రులు ఇబ్బంది పడ్డారు. సాంకేతిక సమస్యలు అధిగమించి పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులంతా కృషిచేయాలి" అని మంత్రి లోకేశ్ కోరారు.

# 'లగచర్ల' రైతుకు బేడీలు వేసి ఆసుపత్రికి
# తీసుకెళ్లడంపై తీవ్రంగా స్పందించిన రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : లగచర్ల దాడి కేసులో నిందితుడు ఈర్యా నాయక్‌కు ఛాతీ నొప్పి రాగా... అతనిని జైలు నుంచి ఆసుపత్రికి తరలించే సమయంలో చేతికి బేడీలు వేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈర్యా నాయక్ సంగారెడ్డి జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. జైల్లో వైద్య పరీక్షల సమయంలో అతనికి ఛాతిలో నొప్పి వచ్చింది. దీంతో అతనిని తొలుత సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ రైతుకు గుండెపోటు రావడంతో పంజాగుట్టలోని నిమ్స్‌కు తరలించారు. నిమ్స్ ఎమర్జెన్సీ విభాగంలో అతనికి చికిత్స అందిస్తున్నారు.ఈర్యా నాయక్‌కు బేడీలు వేసి తీసుకుపోవడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుకు బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఈ ఘటనపై ఆరా తీశారు. విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఈర్యా నాయక్‌కు మెరుగైన వైద్యం అందించాలని సీఎం ఆదేశించారు.

# నాలెడ్జి ఎకానమీలో తెలుగు
# విద్యార్థులు నెం.1గా నిలవాలి

మొదటి పేజి తరువాయి



విధానాల ద్వారా అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు తేవాలి. ప్రైవేటు విద్యావ్యవస్థను తొక్కేయడం మన విధానం కాదు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్యారంగాన్ని తీర్చిదిద్దాలన్నదే తమ ధ్యేయం. రాబోయే రోజుల్లో నాలెడ్జి ఎకానమీలో తెలుగు విద్యార్థులు నెం.1గా నిలవాలి. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో పేరెన్నికగన్న విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలకు ప్రత్యేక బృందాలను పంపి అక్కడ బోధన, అభ్యసన పద్ధతులపై అధ్యయనం చేయాలి. తదనుగుణంగా కరిక్యులమ్ లో మార్పులు చేసి, ఎన్ఐఆర్ఎఫ్, గ్లోబల్ ర్యాంకింగ్స్ మెరుగుదలకు చర్యలు చేపట్టాలి. సివిల్ ఏవియేషన్, గ్రీన్ ఎనర్జీ, టూరిజం రంగాల్లో భవిష్యత్ అవకాశాలను అంచనావేసి ఆయా యూనివర్సిటీల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి. స్కిల్స్, ఎంప్లాయ్ మెంట్ ను బ్యాలెన్స్ చేయాల్సి ఉంది. ఇందుకోసం అమరావతి రాజధానిలో ఏర్పాటుచేసే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో రాష్ట్రంలోని 5 జోన్లలోని స్కిల్ డెవలప్ మెంట్ సంస్థలను అనుసంధానిస్తాం. డిజిటల్ టీచింగ్, లెర్నింగ్ పై దృష్టి సారించాలి. సొసైటీ అవసరాలను బట్టి స్కిల్ అప్ గ్రేడేషన్ చేపట్టాలి. ఒకేషనల్ విద్యపై దృష్టిసారించాలి. పాఠశాలల్లో రేటింగ్ మెరుగుదలకు కలెక్టివ్ టీమ్ బిల్డింగ్ తో ర్యాంకింగ్స్ మెరుగుదలకు కృషిచేసి, విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారులంతా కృషిచేయాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజ్ఞప్తిచేశారు.

# కేసీఆర్ ఓకే.. కేటీఆర్ నాట్ ఓకే..

మొదటి పేజి తరువాయి



ఎప్పుడెప్పుడు బయటకు వస్తారా అనే ఎదురుచూస్తనే ఉన్నారు ఇంకా ఆయన అభిమానులు. తెలంగాణ ప్రజలు సైతం ఆ మూమెంట్ కోసం చూస్తున్నారు. / ఎన్నికల్లో ఓటమి తరువాత గులాబీ బాస్ బాత్‌రూంలో జారి పడ్డారు. ఆ తరువాత తుంటి ఆపరేషన్ జరిగింది. ఆయన అనారోగ్యం నుంచి కోలుకోవడానికి సుమారు నెలన్నర సమయం పట్టింది. ముఖ్యంగా ఉద్యమ కాలం నుంచే కేసీఆర్‌కు అభిమానులు ఎక్కువ. స్పీచుల్లో ఆయన విసిరే చలోక్తులు, సామెతలు, ఆయన మాట తీరు అంటే ప్రజలకు ఎంతగానో ఇష్టం. ఆయన ప్రసంగం వస్తుందంటే జనాలు టీవీలకు అతుక్కుపోతుంటారు. ఇక ఇంటి బయట ఉన్నోళ్లు యూట్యూబ్‌లు ఓపెన్ చేసి మరీ కేసీఆర్ స్పీచ్ చూస్తుంటారు. ఎందుకంటే ఆయన పంచ్‌లు, చమత్కారం, కౌంటర్లు, విమర్శలు అలా ఆకట్టుకునేవి. కానీ.. వయసు మీద పడుతుండడం.. అనారోగ్యం కారణాల వల్ల కాస్త గ్యాప్ ఇస్తూ వచ్చారు. అయినప్పటికీ కూడా ప్రజలు ఇంకా ఆయన కోసం పరితపిస్తూనే ఉన్నారు. ఒకప్పుడు ఆయన మీడియా సమావేశాలకు చానల్స్‌లలో వచ్చిన రేటింగ్స్ అంతా ఇంతా కావు. కేసీఆర్ వారసత్వంతో కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన ముందు నుంచి దూకుడుగా వ్యవహరిస్తారనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. దాంతో ప్రజలు సైతం పెద్దగా ఆదరించాలని అనుకోవడం లేదు. తండ్రి వారసత్వంతో రాజకీయాల్లో సత్తా చాటినప్పటికీ.. మంత్రిగా కొనసాగినన్ని రోజులు అందరికీ కలిసే పరిస్థితి ఉండేది కాదన్న వాదన ఉంది. అంతేకాకుండా.. కొంత మందిని మాత్రమే చేరదీశారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అయితే.. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన నుంచి కేసీఆర్ బయటకు రావడం లేదు. అప్పటి నుంచి పార్టీని కేటీఆర్ ముందుకు నడిపిస్తున్నారు. అది కూడా ఫాంహౌజ్ నుంచి కేసీఆర్ ఇస్తున్న డైరెక్షన్లతోనే ఆయన ముందుకు సాగుతున్నారు. అయితే.. రేవంత్ బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి కేటీఆర్ ప్రభుత్వంపై ఏదో ఒక బురద జల్లే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. నిత్యం ఏదో ఒక సాకు చెబుతూ మోకాలడ్డుతున్నారు. ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతీ పథకానికి అడ్డు తగులుతూనే ఉన్నారు. ఏదో ఒకటి అందులో లోపాలను వెతుకుతూ ప్రజల్లో మైలేజీ తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. కానీ.. అవి అన్నీ కూడా బోల్తాకొడుతున్నాయి. హైడ్రా విషయంలో కావచ్చు.. లగచర్ల భూముల విషయంలో కావచ్చు.. ఇలా ప్రతీ దాంట్లోనూ విమర్శలు చేస్తూ దొరికిపోతున్నారు. కేటీఆర్ చేస్తున్న ఆరోపణలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధారాలతో సహా బయటపెడుతున్నది. దీంతో కేటీఆర్ ఏదో చేయాలనుకుంటే అది ఏదో అయి కూర్చుంటున్నది. అందుకే.. బీఆర్ఎస్ పార్టీలోనూ కేటీఆర్ వైఖరిపై విమర్శలు వస్తున్నట్లు టాక్ నడుస్తున్నది. అనవసరంగా ఏదో ఒక అంశాన్ని తెరమీదకు వచ్చి.. బీఆర్ఎస్ పార్టీనే చివరకు ఇరుకున పడేస్తున్నారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అందుకే.. పార్టీని నడిపించడం కేటీఆర్ వల్ల కాదంటూ బాహాటంగానే కార్యకర్తలు చర్చించుకుంటున్నారని తెలుస్తోంది. పార్టీకి పూర్వ వైభవం కావాలంటే కేసీఆర్ మళ్లీ ప్రజల్లోకి రావాలని కోరుకుంటున్నారు. దీనికి సైతం ఉదాహరణలు చూపుతున్నారు. ఇటీవల చాలాకాలం తరువాత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్ సమావేశం అయ్యారు. దీనిని మీడియాలో చాలా వరకు హైప్ వచ్చింది. అదే సమయంలో కేసీఆర్ మీడియా ముందుకు వస్తారేమోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూశారు. కానీ.. ఆయన రాలేదు. అయినప్పటికీ కేసీఆర్ సమావేశంపై వచ్చిన బ్రేకింగ్స్ చాలా వరకు అబ్జర్వ్ చేశారు. తిలకించారు కూడా. అయితే.. అదే సందర్భంలో ఈ మధ్య కేటీఆర్ ఓ చానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. కానీ.. ఆ ఇంటర్వ్యూని పెద్దగా ఎవరూ ఆదరించలేదు. పెద్దగా ఎవరూ తిలకించలేదు కూడా. అటు యూట్యూబ్‌లోనూ పెద్దగా ట్రెండ్ అవ్వలేదు. పెద్దగా వ్యూస్ కూడా రాలేదు. దానికి రేటింగ్ కూడా అంతగా కనిపించలేదు. అదే.. కేసీఆర్ వీడియో రిలీజ్ చేస్తే మాత్రం రెట్టింపు ఆదరణ లభిస్తోంది. అందుకే.. కేటీఆరే బయటకు రావాలని జనం కోరుకుంటున్నారని స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు.

## ఆర్మీ వీర జవాన్ సుబ్బయ్య పార్థివదేహానికి నివాళులు



**నార్పల /డిసెంబర్ 12(జనం రిపోర్టర్):** నార్పల మండల కేంద్రంలోని ఆర్మీ వీర జవాన్ సుబ్బయ్య భౌతికాయనికి , నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు) పూల మాల సమర్పించి,నివాళులర్పించి,వందనం చేశారు.వీర జవాన్ సుబ్బయ్య లేని లోటు ఎవరు తీర్చలేనిదని వారి కుటుంబ సభ్యులకు దేవుడు ధైర్యం ప్రసాదించాలని కోరారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి,కూటమి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం కుటుంబాలకు దూరంగా ఉంటూ,ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్న ఆర్మీ జవాన్లు నిజమైన హీరోలని కొనియాడారు.విధి నిర్వహణలో తోటి జవాన్ లను కాపాడి,తన ప్రాణాలు పణంగా పెట్టిన భరత మాత ముద్దు బిడ్డ వీర జవాన్ సుబ్బయ్య యువత ఆదర్శంగా తీసుకుని,దేశాన్ని అసాంఘిక శక్తులు నుండి రక్షించేందుకు నడుము బిగించాలని కోరారు.ఆర్మీ వీర జవాన్ సుబ్బయ్య సైనిక లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.





## టిడిపి సీనియర్ కార్యకర్త మృతి, నివాళులర్పించిన టిడిపి మండల నాయకులు, ఆకుల విజయ్ కుమార్, బాబు

**నార్పల /డిసెంబర్ 12(జనం రిపోర్టర్):** మండల చామలూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త అంగడి కుళ్లాయప్ప అకాలమరణం చెందారని తెలుసుకొని వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు)

## నేత్రదాత దేవి చంద్రయ్య కుటుంబాన్ని అభినందించిన ఐ సి ఐ గోదావరిఖని స్కల్ప్టర్స్ అధ్యక్షులు రమేష్ అబ్బా, కోశాధికారి మేజిక్ రాజా.....



**రామగుండం /డిసెంబర్ 12(జనం రిపోర్టర్):** నేత్రదాత దేవి చంద్రయ్య కుటుంబాన్ని అభినందించిన ఐ సి ఐ గోదావరిఖని స్కల్ప్టర్స్ అధ్యక్షులు రమేష్ అబ్బా, కోశాధికారి మేజిక్ రాజా. మరోసారి దేవి చంద్రయ్య ఈ లోకంలో ఇద్దరికి చూపునిస్తూ లోకంలో జీవిస్తున్నాడని ఇంత మంచి కార్యక్రమానికి పూనుకున్న కుటుంబ సభ్యులను అభినందించడంతో పాటు కుటుంబ పెద్ద కోల్పోతే పరిస్థితి ఎలా ఉంటుందో తెలుసని, అయినా ధైర్యంతో ముందుకు నడవాల్సిన అవసరం ఉందని ఎవరైనా ఒక రోజు పోవాల్సిందేనని, భూమిమీద జీవించిన అన్ని రోజులు ఈ ప్రపంచానికి ఎంతో కొంత మంచి చేసేలా ఉండాలనిబీ చనిపోయిన తర్వాత కూడా ఇలా కొంతమందికే అలాంటి అవకాశం దక్కుతుందని, అలాంటి గొప్ప వ్యక్తి దేవి చంద్రయ్య తెలంగాణ ఉద్యమంలో పని చేశాడని, తన సంఘంలో కూడా పనిచేశాడని అలాగే వ వెళ్ళిపోయాక కూడా ఇద్దరికీ చూపుని ఇవ్వడం వల్ల అతడు అమరుడయ్యాడని దేవి చంద్రయ్యకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐ సి ఐ జి డి కె కార్యదర్శి దళిత రత్న డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య( మాల మహానాడు ఆఫ్ ఇండియా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు.) చర్చిఫాస్టర్ జోసెఫ్, కన్నాల మాజీ ఎంపిటిసి దేవి స్రవంతి, మడక కనకయ్య,కాసర్ల రాజేశ్వరి, కోదాటి రాము లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మోహన్ రెడ్డికి రుణపడిఉంటా

### వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటా

### జిల్లా పెద్దల అడుగు జాడల్లో నడుస్తా

### కార్యకర్తల సమావేశంలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల



(కనిగిరి డిసెంబర్ 12 జనంరి పోర్టర్ ): ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైస్ జగన్ మోహన్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో స్థానిక పవిత్ర పంక్షన్ హాలులో నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మతోపాటు ఉమ్మడి ప్రకాశంజిల్లా కో -ఆర్డినేటర్ కారుమూరి వెంకటనాగేశ్వర రావు, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు చేవిరెడ్డి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. వారు కార్యకర్తలనుద్దేసించి ప్రసం గించారు. అనంతరం నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ఒక అతి సామాన్యుడైనా నాకు గత ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డికి జీవితాంతం రుణపడిఉంటానని పేర్కొన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మరియు ఇతర నేతల అడుగుజాడల్లో నడుచుకుంటానని తెలిపారు. వారి యొక్క సూచనలన మేరకు నియోజకవర్గంలో పార్టీపురోగతిని సాధిస్తమని ధీమా వ్యక్తంచేశారు.అలాగే నియోజకవర్గంలోని వైసీపీ నాయకులకు,కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని హామీఇచ్చారు

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

### మాజీ ఎంపిటిసి రజిత చేరాలు




హసన్ పర్తి మండలం డిసెంబర్ 12 జనం రిపోర్టర్: హసన్ పర్తి మండల పరిధిలోని గ్రామం సీతంపేట గ్రామానికి చెందిన మంత్రి కొమురయ్య ఇటీవల మృతి చెందగా అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి బండారి రజిత చేరాలు విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కొమురయ్య కుటుంబ సభ్యులనుకలిసి పరామర్శించి సానుభూతిని తెలియజేశారు అనంతరం 25 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మంత్రి మొగిలి, మంత్రి ఆనంద్, గ్రామస్తులు గోల్లే రాజయ్య,మంగలి శ్రీను, నద్దునూరి సారయ్య, గిన్నారపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రసాయన చర్యల ఆవిష్కరణ సాధ్యమే..

## ఐఐఎస్సీ బెంగళూరు ప్రొఫెసర్ ఏటీ.బిజు.




పొన్నూరు డిసెంబర్ 12. జనం రిపోర్టర్: ఆర్గానో క్యాటలిసిస్ ద్వారా అనేక కొత్త రసాయన చర్యలను అవిష్కరించడం సాధ్యమవుతోందని, అంతేకాకుండా ఇవి పరిశోధనలో పురాతన మార్గాలను తెరవగలవని ఐఐఎస్సీ బెంగళూరు ప్రొఫెసర్ ఏటీ.బిజు అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ, న్యూఢిల్లీలోని డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఐఎఫ్సీపీఏఆర్ (ఇండో - ఫ్రెంచ్ సెంటర్ ఫర్ ద ప్రమోషన్ ఆఫ్ అడ్వాన్స్ రీసెర్చ్), సీఈఎఫ్ఐపీఆర్ఏ (సెంటర్ ప్రాంకో - ఇండీన్ పౌర్ లా ప్రమోషన్ డీ లా రీసెర్చ్ అవంకీ)ల ఆర్థిక సౌజన్యంతో జాయింట్ ఇండో - ఫ్రెంచ్ ఇంటర్నేషనల్ సెమినార్ ఆన్ "ఎక్స్ప్లోరింగ్ కాంటెంపోరరి విస్తాస్ ఇన్ అప్లైయింగ్ (ఆర్గానో) కాటలిసిస్ ఫర్ ఫార్మా ఇండస్ట్రీ: ఫర్ సస్టేయినింగ్ ఫ్యూచర్" అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఇంటర్నేషనల్ సెమినార్ను రెండో రోజు గురువారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఐఎస్సీ బెంగళూరు ప్రొఫెసర్ ఏటీ.బిజు మాట్లాడుతూ ఆర్గానోక్యాటలిసిస్ అనేది ఒక ప్రత్యేకమైన రసాయన పద్ధతని, ఇది పరిశోధన, పరిశ్రమల్లో అనేక రకాలుగా ఉపయోగపడుతుందన్నారు. ఇది వివిధ రసాయన మార్పిడులను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఆర్గానోక్యాటలిసిస్ ద్వారా ఔషధ సంశ్లేషణ వేగంగా మరియు సమర్థంగా జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఇది కొత్త రకాల ఔష్యధాల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఈ విధానంలో హానికరమైన లోహ క్యాటలిస్టులు అవసరం ఉండకపోవడం వల్ల ఇది పర్యావరణానికి అనుకూలమైన పద్ధతిగాను, అధిక నాణ్యత గల పాలిమర్ ఉత్పత్తికి దోహదపడతాయన్నారు. ఈ విధానం అనేక క్లిష్టమైన రసాయన మార్పిడులను సులభతరం చేయడంతో పాటు సేంద్రియ యోగికాలను తక్కువ ఖర్చుతో తయారు చేయవచ్చునన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన భోపాల్లోని ఐఐఎస్ఈఆర్ ప్రొఫెసర్ నితిన్ టీ.పాటిల్ మాట్లాడుతూ రసాయన శాస్త్రం పరిశోధనల్లో రోజురోజుకు వినూత్న అభివృద్ధి చెందటంతో పాటు ఔషధ తయారీ, సేంద్రియ రసాయన శాస్త్రం, మెటీరియల్స్ సైన్స్, కేన్సర్, మధుమేహం, న్యూరోడిజెనరేటివ్ వ్యాధులకు సంబంధించి మందులను రూపొందించడంలో ఉపయోగపడుతుం దన్నారు. పర్యావరణ హాని లేకుండా స్వచ్ఛమైన సమ్మేళనాలను తయారుచేయడం సాధ్యమవుతుందన్నారు. ఆహారంలో రుచిని, రంగును మెరుగుపరచే రసాయనాలను తయారు చేయడంలో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఐఐటీ కాన్పూర్ ప్రొఫెసర్ ఎస్.భాస్కర్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వై.శ్రీనివాసరావు, ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ జీ.శేఖర్, ఎన్ఐటీ వరంగల్ నుంచి డాక్టర్ సీ.రఘు, వివిధ దేశాల ప్రతినిధులు, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెంబర్తి లో ఇందిరమ్మ ఇండ్ల ఇంటి ఇంటి సర్వే



హసన్ పర్తి మండలం డిసెంబర్ 12 జనం రిపోర్టర్: హసన్ పర్తి మండల పరిధిలోని గ్రామం పెంబర్తిలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఇంటి ఇంటి సర్వే,చేస్తున్న సర్వేను ఈ రోజు పెంబర్తి గ్రామంలో అకస్మాత్తుగా హసన్ పర్తి ఎంపిడిఓ జె. ప్రవీణ్ కుమార్,ఎంపీఓ కట్ల కరుణాకర్ రెడ్డి,హౌజింగ్ డిఇ సిద్దార్థ నాయక్, సందర్శించారు,ఇందిరమ్మ ఇండ్ల కమిటి చైర్మన్,నాగవల్లి శ్రీనివాస్, ప్రత్యేక అధికారి కమిటి సభ్యులు జోరుక పూల,తాళ్లపెల్లి రమాదేవి- రమేష్,గోపాల్,కొయ్యడ సునీల్,సౌరంసుధాకర్, కన్వీనర్, పరకాలహేమలత పంచాయతీకార్యదర్శి కారోబార్ చాతల్ల సదానందం, ఇందిరమ్మ ఇండ్ల ఇంటి,ఇంటికి వెళ్ళివారి వివరాలు తెలుసుకొని,సర్వే చేయడం జరిగింది,

## సుస్థిర అభివృద్ధిపై శిక్షణా తరగతులు




మొగల్తూరు,డిసెంబరు12. జనం రిపోర్టర్: సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకోసం రెండు రోజుల శిక్షణా తరగతులు గురువారం మండల పరిషత్ కార్యా లయంలో నిర్వహించారు. ఎంపిడివో త్రిశూల పాణి అధ్యక్షతన నిర్వహించిన ఈ తరగతుల్లో ఈవోఆర్డీ నవీన్ కిరణ్, ఎంపిహెచ్ ఓ మూర్తి, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి, జగన్నాధపురం పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, మోడి ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుభాకర్లు ట్రైనర్లుగా వ్యవహరించగా గ్రామ సచివాలయాల సిబ్బంది హజరయ్యారు.

## వీర జవాన్ వరికుంట్ల సుబ్బయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన

### మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నార్పల సత్యనారాయణ రెడ్డి





**నార్పల/డిసెంబర్ 12(జనం రిపోర్టర్):** గురువారం ఉదయం మిలిటరీ హానర్స్ తో వీర జవాను సుబ్బయ్య అంత్యక్రియలు జమ్ము పూంచ్ సెక్టార్ మన దేశ సరిహద్దు ప్రాంతంలో సైనిక విధుల్లో పహారా కాస్తూ తన తోటి 30 మంది సైనికుల ప్రాణాలను కాపాడి, ముష్కరుల మైనింగ్ బ్లాస్ట్ లో ప్రాణత్యాగం చేసిన మన సైనికుడు ప్రకాశం జిల్లా రావిపాడు నివాసి వరికుంట్ల సుబ్బయ్య పార్థివ దేహం బుధవారం రాత్రి తన భార్య పిల్లలు నివాసం ఉంటున్న అనంతపురం జిల్లా నార్పల మండల కేంద్రానికి బెంగళూరు ఎయిర్ పోర్టు నుండి మిలిటరీ అంబులెన్సు లో చేరుకుంది. పోలీస్ ఎస్కార్ట్ తో గ్రామస్థుల మధ్య ర్యాలీ తో వీర జవాన్ పార్థివ దేహం మృతుని కొత్త ఇంటి వద్ద నుండి. గురువారం ఉదయం కుటుంబ ఆచారం ప్రకారం కార్యక్రమాలు పూర్తి అయిన అనంతరం వీరజవాన్ కుటుంబ సభ్యుల సమక్షంలో వారి నార్పల లో మృతుని తోటలో మిలిటరీ హానర్స్ తో అంత్యక్రియలు జరుగుతాయని మద్రాస్ రెజిమెంట్ ఆర్మీ అధికారులు, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, డైరెక్టర్ సైనిక సంక్షేమ శాఖ తరఫున జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, జిల్లా కలెక్టర్ తరఫున ఆర్డీవో కేశవ నాయుడు, ఎస్పీ తరఫున స్థానిక పోలీసు అధికారులు , మిలిటరీ అధికారులు వీరజవాన్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు, బుధవారం, నార్పలకు వెళ్లి వీరజవాను సుబ్బయ్య తల్లి చిన్న గాలెమ్మ, సతీమణి లీలావతి, పిల్లలు లాస్యప్రియ, సాయి, వారి కుటుంబ సభ్యులను, ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప పరామర్శించి, ఓదార్చి, ధైర్యం చెప్పారు. సైనిక సంక్షేమ శాఖ, మద్రాసు రెజిమెంట్ ఆర్మీ కార్యాలయం నుండి రావాల్సిన ఫ్యామిలీ పెన్షన్, ఇతర ఆర్థిక సహాయాన్ని త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని తిమ్మప్ప వీరజవాన్ కుటుంబ సభ్యులకు తెలిపారు. అలాగే అంత్యక్రియలు నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలించి, ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్థానిక సిఐ కౌకుంట్లయ్య, ఎస్ ఐ సాగర్, మాజీ సైనిక సంఘం నాయకులు పి. విశ్వేశ్వర రావు, మాజీ సైనికులు పెద్ది రెడ్డి, జిల్లా సైనిక కార్యాలయం సిబ్బంది గిరీష్ తదితరులు పాల్గొన్నారు

## కుట్టుమిషన్ శిక్షణ తీసుకున్న మహిళలు స్వయంశక్తితో ఎదగాలి




(కనిగిరి డిసెంబర్ 12 జనంరి పోర్టర్ ): కనిగిరిలో జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో 2వ విడతలో కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న పేద మహిళలకు గురువారం ఏపిటూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ మరియు ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వరికూటి నాగరాజులు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏపి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ కుట్టుమిషన్ శిక్షణతీసుకున్న మహిళలు స్వయంశక్తితో ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ భైరవకోనను టూరిజం హబ్ గా ఏర్పాటుకు నూకసాని బాలాజీ కృషి చేయాలని కోరారు.అంతే కాకుండ అన్ని రంగాలలో వెనుక బడిన కనిగిరి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్డిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## 14న నీటి సంఘాల ఎన్నికలు

మొగల్తూరు .డిసెంబరు12.జనం రిపోర్టర్: ఈనెల 14న సాగునీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల చేసినట్టు తహసీల్దార్ కె.రాజ్ కిషోర్ తెలిపారు. మొగల్తూరు మండలంలోని జగన్నాథపురం, కాళీపట్నం, మొగలూ రు, రామన్నపాలెం సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తామని ఓటరు జాబితా సిద్ధం చేసినట్లు తెలిపారు.

## సీఎం కప్ ఎంపిక లో భాగంగా భద్రాచలంలో 16 వ తేదీన జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు



ఎటపాకడిసెంబర్ 12జనం రిపోర్టర్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరగనున్న సీఎం కప్ 2024 లో భాగంగా జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలను భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్ నందు నిర్వహిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, పవర్ లిఫ్టింగ్ లో పాల్గొనే క్రీడాకారులు, తమ ఆధార్ కార్డ్ తీసుకొని 16-12-2024 ఉదయం 8:30 గంటలకు సిటీ స్టైల్ జిమ్ అంబేద్కర్ సెంటర్, భద్రాచలం లో రిపోర్ట్ చేయాలని సూచించారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు, జూనియర్ బాయ్స్ అండ్ జూనియర్ గర్ల్స్ వయస్సు ఇరవై మూడు సంవత్సరాల లోపు మాత్రమే కలిగి ఉండాలని సూచించారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులను ఈనెల 27 నుంచి జనవరి 2 వరకు జరిగే స్టేట్ కాంపిటీషన్ కు అర్హత సాధించగలరు.ఈ పోటీలలో పాల్గొనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కలదు.అర్హత కలిగిన ప్రతి క్రీడాకారుడికి ప్రవేశం ఉచితం అని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

## పదవ తరగతి పరీక్షల్లో అందరూ చక్కని ర్యాంకుతో ఉత్తీర్ణులు అవ్వాలి....



**రామగుండం/డిసెంబర్ 12(జనం రిపోర్టర్):** ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ గోదావరిఖని స్కల్ప్టర్స్ క్లబ్ ప్రెసిడెంట్ , మోటివేషనల్ స్పీకర్ మరియు ట్రైనర్ అయినటువంటి శ్రీ అబ్బ రమేష్ గారు గోదావరిఖనిలోని బాలికల హై స్కూల్ సందర్శించి పదవ తరగతి పరీక్ష రాస్తున్నటువంటి విద్యార్థులకు భయం లేకుండా మానసిక ఒత్తిడి లేకుండా ఒక ప్రణాళికతో కూడిన 90 రోజుల లక్ష్యాన్ని విద్యార్థులకు వివరించడం జరిగింది. దేవీ లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ...కూడా పిల్లలతో మాట్లాడుతూ, వారిలో ఉన్నటువంటి అంతర్గత శక్తిని ఎలా తెలుసుకోవాలి పదవ తరగతి పరీక్షల్లో అందరూ చక్కని ర్యాంకుతో ఉత్తీర్ణులు అవ్వాలని అందరిని ప్రోత్సహించారు. విద్యార్థులందరూ చాలా చక్కగా స్పందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేష్, టిచర్స్ రమాదేవి ఇట్లాంటి కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటివి వారి విద్యార్థులకు మళ్లీ మళ్లీ కావాలని ఇలాంటి తరగతులు నిర్వహిస్తున్న ఇంపాక్ట్ వారిని వారు అభినందించడం జరిగింది.



## ద. కొరియాలో ముదురుతున్న సంక్షోభం



సియోల్(దక్షిణకొరియా): దేశవ్యాప్తంగా అత్యయిక స్థితి(మార్షల్ లా) ప్రకటన నేపథ్యంలో దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ కార్యాలయంలో సోదాలకు పోలీసులు సాహసించారు. అయితే అధ్యక్ష కార్యాలయం భద్రతా బలగాలు వెంటనే పోలీసులను అడ్డుకున్నారు. దీంతో యూన్ కార్యాలయ ప్రధాన భవనంలోకి పోలీసులు ప్రవేశించలేకపోయారు. దీంతో పౌర సేవల కార్యాలయాల్లో పోలీసులు తనిఖీలు చేశారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఆధిక్యత లేకపోవడంతో ఏ బిల్లును ప్రవేశపెట్టినా విపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవడం, పదవి నుంచి వైదొలగాలన్న డిమాండ్లను ఎదుర్కొంటున్న అధ్యక్షుడు యూన్ యోల్ ఇటీవల అనూహ్యంగా 'మార్షల్ లా'ప్రకటించడం తెల్సిందే. తర్వాత విపక్షాలు పార్లమెంట్‌లో తీర్మానం చేసి ఎమర్జెన్సీని ఎత్తేయడం, అధ్యక్షుడు యూన్ సహా పలువురు దేశద్రోహం ఆరోపణలను ఎదుర్కొంటున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో బుధవారం అధ్యక్షుడికి సంబంధించిన ఆఫీస్‌లలో పోలీసులు ఆకస్మిక సోదాలు చేశారు. దాడులు జరిగిన సమయంలో అధ్యక్షుడు యూన్ కార్యాలయంలో లేరు. యోన్‌కు సన్నిహితులైన పలువురు అధికారులు రాజీనామా చేశారు.

### మాజీ రక్షణ మంత్రి ఆత్మహత్యాయత్నం


'మార్షల్ లా'విధించడానికి కారకుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న నాటి రక్షణ మంత్రి కిమ్ యోంగ్ హ్యూన్‌ను పోలీసులు అరెస్ట్‌చేయగా అరెస్ట్‌పై మనస్తాపంతో ఆయన మంగళవారం రాత్రి జైలు గదిలో ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు అధికారులు తెలిపారు. మార్షల్ లా విధించాలని సిఫార్సు చేసిన కిమ్‌ను రాజధాని సియోల్‌లో ఆదివారం అదుపులోకి తీసుకున్న విషయం తెల్సిందే. మంగళవారం అర్ధరాత్రి అధికారికంగా అరెస్టు వారెంట్ జారీ కాకముందే ఆయన ఆత్మహత్యాయత్నం చేశారు. ఆయన బాత్రూమ్‌లో ఆత్మహత్యకు ప్రయత్నించగా జైలు అధికారులు ఆయనను వెంటనే అడ్డుకున్నారు. వెంటనే ఆయనను ఆస్పత్రికి తరలించారు.ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడానే ఉందని రక్షణ శాఖ శాఖ పార్లమెంట్‌కు తెలిపింది. కిమ్‌పై నేరాభియోగాలు మోపాలా వద్దా అనే దానిపై పబ్లిక్ ప్రాసిక్యూటర్లు 20 రోజుల్లోపు నిర్ణయం తీసుకోనున్నారు.

## సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న వైఎస్ జగన్



తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వైఎస్ జగన్ కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ జగన్ మేనత్త వైఎస్ విమలమ్మ, వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ బి.జాన్ వెస్లీ, పాస్టర్ టి.ఎస్.ఆర్ ప్రసాద్ రెడ్డి (కవితం), పాస్టర్ జీవన్ కుమార్ (ఏపీపీఎఫ్, ఏలూరు), బిషప్ రెబ్బ ఇమ్మాన్యుయేల్ (రేపల్లె), రెవరెండ్ వి.కే.జేమ్స్ కుంపట్ల (ఏడిఎఫ్, విశాఖపట్నం), రెవరెండ్ ఎన్.ఐ.సోలోమన్ రాజు (వరల్డ్ విజన్, అవనిగడ్డ), రెవరెండ్ డి.రాజశేఖర్ (ఎన్‌బిఎమ్, నెల్లూరు), రెవరెండ్ ఎం.సుధాకర్ పాల్ (సీఎంసీ, వైజాగ్), రెవరెండ్ విజయ్ కిషోర్ (కడప), రెవరెండ్ మనోజ్ బాబు (తణుకు), బిషప్ శ్రావణ్ కుమార్ (కోనసీమ జిల్లా), పాస్టర్ శ్రావణ్ (తూర్పు గోదావరి), పాస్టర్ గెరా హనోక్ (ఏఐసీసీ ప్రెసిడెంట్), బ్రదర్ కమలాకర్ (ఏఐసీసీ, విజయవాడ), పాస్టర్ కే.ఎలిషా (గణపవరం), పాస్టర్ జాషువా మూర్తి (విజయవాడ), పాస్టర్ మోజెస్ (విజయవాడ), జేసు రత్నాకర్ (మెజిస్ట్రేట్, గుంటూరు), బ్రదర్ వై.ప్రసాద్ బాబు (విశాఖపట్నం) పాల్గొన్నారు.

## తిరుమలలో భారీ వర్షం.. సీమకు ఎల్లో అలర్ట్



తిరుమల/విశాఖపట్నం: అల్పపీడనం ప్రభావంతో ఏపీలో పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. రెండు రోజులుగా తిరుమలలో ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది. ఒకవైపు వర్షం.. పెరిగిన చలి తీవ్రత కారణంగా భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తిరుమలలో బుధవారం అర్ధరాత్రి నుంచి భారీ వర్షం కురుస్తోంది. వర్షాల నేపథ్యంలో ఘాట్ రోడ్డుల్లో వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు సూచించారు. కొండచరియలు విరిగేపడే ప్రమాదం ఉండటంలో సిబ్బంది అప్రమత్తమయ్యారు. పాపవినాశనం, శ్రీవారి పాదాలకు వెళ్లే మార్గాలను తాత్కాలికంగా మూసివేశారు. అలాగే, గోగర్భం, పాపవినాశనం జలాశయాలలో పూర్తిగా నిండిపోవడంతో అధికారులు గేట్లు ఎత్తారు. వర్షం కారణంగా తిరుమలకు వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు.. నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం నేడు వాయుగుండంగా బలపడే అవకాశం ఉంది. దక్షిణ తమిళనాడు, శ్రీలంక తీరాలపై వాయుగుండం ప్రభావం చూపుతుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో ఏపీలోని దక్షిణ కోసా, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో రాయలసీమతో పాటుగా దక్షిణ కోస్తా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఇదిలా ఉండగా.. తిరుపతి నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమ్యాయి. ఆర్టీసీ బస్టాండ్, బాలాజీ కాలనీ, కోర్లగుంట, సత్యనారాయణ పురం, లక్ష్మి పురం సర్కిల్‌లో రోడ్లపైకి భారీగా వర్షం నీరు చేరుకుంది. వెస్ట్ చర్చి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్ద వర్షం నీరు భారీగా చేరుకుంది. దీంతో, వన్ వేలోనే వాహనాల రాకపోకలకు పోలీసులు అనుమతిస్తున్నారు. భారీ వర్షాల సూచనల నేపథ్యంలో గురువారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శుభం భన్సల్ సెలవు ప్రకటించారు.

## ఒకే దేశం.. ఒకే ఎన్నికలు బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం




న్యూఢిల్లీ : నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఒకే దేశం ఒకే ఎన్నికలు (వన్ నేషన్ వన్ ఎలక్షన్) బిల్లుకు గురువారం కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఎన్నికల సంస్కరణల పేరుతో పార్లమెంట్, దేశంలోని అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే లక్ష్యంతో ఈ బిల్లు తీసుకొచ్చింది. కేబినెట్ ఆమోదం పొందిన దరిమిలా ఈ బిల్లును ప్రస్తుత శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనే సభలో ప్రవేశపెట్టాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకే ఈ బిల్లుకు కేబినెట్ ఆమోదం లభించింది. ఈ బిల్లును పార్లమెంట్ కూడా ఆమోదిస్తే. అనంతరం రాష్ట్రపతి ఆమోదానికి పంపుతారు. ఈ బిల్లుగనుక అమలులోకి వస్తే లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ ఎన్నికలు జరిగిన 100 రోజులు లేదా మూడు నెలల్లో దేశం మొత్తం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి వుంటుంది. గతంలో ఈ ఎన్నికలకు సంబంధించి 18,629 పేజీలతో కోవింద్ కమిటీ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే.

# శివ.. శివా ఏమిటీ దారుణం?



రాజకీయ కక్ష సాధింపులతోనే ఏడాది గడిపిన కాంగ్రెస్ పాలకులు, పాలనను గాలికి వదిలేశారు. దీంతో రాష్ట్రంలో అన్నిరంగాలూ సమస్యలతో నీల్గుతున్నాయి. రేవంత్ సర్కారు నిర్లక్ష్యానికి వేములవాడ ఆలయ కోడెల అక్రమ తరలింపు తాజా ఉదాహరణ. దక్షిణకాశీగా పేరుపొందిన వేములవాడ క్షేత్రంలో కొలువైన రాజరాజేశ్వరస్వామిని భక్తులు అభిమానంతో 'ఎములాడ రాజన్న'గా పిలుచుకుంటారు. పేదల దేవుడైన రాజన్నకు కోడెను కట్టేసే సంప్రదాయం అనాదిగా వస్తున్నది. శివుడి వాహనం నంది కనుక రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో (ముఖ్యంగా రైతులు) కోల్లాగెలను తెచ్చి, రాజన్న సన్నిధిలో కట్టేసి వెళ్తారు. ఇలా కోడెల సంఖ్య ఏటికేడు పెరిగిపోతుండటంతో ఆలయాధికారులు వాటిని గుర్తింపు పొందిన గోశాలలకు, రైతులకు అందజేసేవారు. ఈ విధానం అక్రమార్కులకు ఆయుధంగా మారింది. అంతే వాటిని పక్కదారి పట్టించడం వారికి షరామామూలైంది. తప్పుడు పత్రాలు, తప్పుడు లెక్కలతో కోడెలు పక్కదారి పట్టడం, ఆలయ సిబ్బందే అక్రమార్కులకు సహకరించడం మరీ దారుణం. కాంగ్రెస్ అధికారం చేపట్టిన ఈ ఏడాది కాలంలో ఇలాంటి అక్రమాలు వెలుగుచూస్తూనే ఉన్నాయి. ఈ సమస్య నుంచి భక్తులను పక్కదారి పట్టించేందుకు ప్రభుత్వం కోడెలను రైతులకే ఇవ్వాలనే నాటకాన్ని తెరపైకి తీసుకు వచ్చింది. ఇందుకోసం ఓ కమిటీ వేయడం, ఆ కమిటీ నామ మాత్రంగా వ్యవహరించడంతో ఈ నిబంధన నిర్వీర్యమైపోయింది. అయితే ఈ వివాదంలో ఓ మంత్రి పేరు తెరమీదకు రావడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. ఆ మంత్రి సిఫారసు మేరకే కోడెల కేటాయింపు జరిగినట్టు వార్తలు సైతం వెలుగుచూశాయి. నిందితులు బినామీ పేర్లతో కోడెలను సేకరించి, ఆ తర్వాత కబేళాకు అమ్మేస్తుండటం దిగ్భ్రాంతి కలిగిస్తున్నది. ఈ గోల్‌మాల్‌పై సదరు మంత్రి సొంత జిల్లా వరంగల్‌లోని గీసుగొండలో కేసు నమోదు కావడమే అందుకు నిదర్శనం. ఈ ఘటనలో పోలీసులు ముగ్గురినీ అరెస్టు చేశారు. ఈ నిందితులు నకిలీ గోశాలలను సృష్టించడమే కాకుండా, రైతుల పేరిట పశువులను కబేళాలకు తరలించడం భక్తులను విస్మయ పరుస్తున్న విషయం. ఈ తతంగాన్ని ప్రభుత్వ యంత్రాంగం చూసీచూడనట్టుగా వ్యవహరించడం నిర్లక్ష్యానికి పరాకాష్ఠ. కోడెల సంరక్షణా బాధ్యతలను చూసుకోవాల్సిన ప్రభుత్వం, అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడమే కాకుండా తాజా ఘటనలపై ప్రశ్నిస్తే జవాబులు చెప్పలేక నీళ్లు నములుతుండటం గమనార్హం. అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకునే ఉద్దేశం వారిలో ఏ కోశానా కనిపించడం లేదు. విషయం బయటపడటంతో ఈ వ్యవహారాన్ని మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలూ చేస్తున్నారు. తనపై వచ్చిన ఆరోపణలకు జవాబు చెప్పకుండా సదరు మంత్రి తప్పించుకోచూడటం, విషయాన్ని బయటపెట్టిన సమాచార సాధనాలపై పోలీసులకు ఫిర్యాదు చేయడం విచిత్రం. ఏదేమైనప్పటికీ కోడెల తరలింపు వెనుక ఉన్న నిజానిజాలు బయటకురావాల్సి ఉన్నది. ప్రభుత్వం నిష్పాక్షికంగా దర్యాప్తు జరిపించి బాధ్యులను వెంటనే శిక్షించాలి. తద్వారా భక్తుల విశ్వాసాల పట్ల తమకు ఏపాటి గౌరవం ఉన్నదో చాటుకోవాలి.

# సిరియాలో పెనుమార్పులు




సిరియాలో ఐదు దశాబ్దాల అసద్ వంశీయుల నిరంకుశ పాలనకు తెరపడింది. తిరుగుబాటు దళాలు రాజధాని డమాస్కస్‌ను చుట్టుముట్టిన వేళ అధ్యక్షుడు బషర్ అల్ అసద్ మాస్కోకు పారిపోయి తలదాచుకున్నాడు. తిరుగుబాటు దళాలు గాల్లోకి కాల్పులు జరుపుతూ సంబురాలు జరుపుకొంటున్నాయి. ఒకప్పటి అల్ కాయిదా నేత అహ్మద్ అల్ శరా తన గతాన్ని, పాత మారు పేరును వదిలించుకొని సిరియా పగ్గాలు చేపట్టారు. ఈ పరిణామాలు అంతర్యుద్ధంతో పదిహేనేండ్ల కాలంపాటు కకావికలమైపోయిన సిరియాకు శాంతిని ప్రసాదించగలవా? లేక పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు అవుతుందా అనేదే అసలు ప్రశ్న. అసద్ ప్రభుత్వ పతనం తర్వాత జరుగుతున్న కొన్ని పరిణామాలు కలిగిస్తున్న ఆందోళనే ఇందుకు కారణం. సందట్లో సడేమియా అన్నట్టుగా ఇజ్రాయెల్ ప్రస్తుత అస్థిర పరిస్థితులను అలుసుగా తీసుకొని దాడులకు తెగబడుతున్నది. సరిహద్దు భూభాగాలను రాత్రికి రాత్రే ఆక్రమించుకుంది. అంతేకాకుండా రసాయనిక ఆయుధ కేంద్రాలు, క్షిపణి స్థావరాలుగా భావిస్తున్న ప్రదేశాలపై బాంబు దాడులకు పాల్పడుతున్నది. అగ్రరాజ్యం అమెరికా 'నేనేం తక్కువ తిన్నానా' అన్నట్టుగా ఇస్లామిక్ స్టేట్ శక్తులను దెబ్బతీసే సాకుతో 75 ప్రదేశాలపై బాంబులు వేసింది. ఈ దాడులు ఏ మాత్రం వాంఛనీయమైనవి కావు. ఈ దుందుడుకు చర్యల పర్యవసానాలు ఎలా ఉంటాయో ఊహించడం పెద్ద కష్టమేమీ కాదు. అంతర్జాతీయ శక్తుల ప్రచ్ఛన్న యుద్ధానికి సిరియా వేదికగా మారిన సంగతి తెలిసిందే. ప్రధానంగా అమెరికా, రష్యా, సౌదీ అరేబియా, ఇరాన్ తమ తమ ప్రాబల్యం కోసం సిరియాలో రకరకాల శక్తులను వెనకేసుకు వస్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధంలో తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్న రష్యా మద్దతు తగ్గించడం వల్లనే అసద్ ప్రభుత్వం పతనమైందనే వాదనలు వినిపిస్తున్నాయి. షియా-సున్నీ విభేదాలు, రష్యా-అమెరికా తగాదాలకు నెలవుగా మారిన సిరియా బలమైన కేంద్రం అనేది లేకపోవడం కారణంగా ఇప్పుడు జిహాదీ శక్తుల చేతుల్లోకి వెళ్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఈ కారణంగా శాంతి ఎండమావిగా మారి, అంతర్జాతీయ ఉగ్రవాదం పెచ్చరిల్లేందుకు ఆస్కారం ఉన్నది. ఇది సిరియాకే కాకుండా యావత్తు ప్రపంచానికి సమస్యగా పరిణమించవచ్చు. ఇందుకు మనకు అఫ్గానిస్థాన్, ఇరాక్ ఉదాహరణలు ఉండనే ఉన్నాయి. అసద్ ప్రభుత్వం కూలిపోవడాన్ని సిరియాలో శాశ్వత శాంతిస్థాపనకు ఒక సువర్ణావకాశంగా ప్రపంచ దేశాలు భావించాలి. 2017లో రష్యా, ఇరాన్, టర్కీ ఆధ్వర్యంలో చేపట్టిన అస్తానా శాంతి చర్చల క్రమాన్ని కొనసాగించాలి. ఉద్రిక్తతలు తగ్గించి, మానవతా సహాయం చేరవేతకు ఎదురవుతున్న అడ్డంకులను తొలగించడం, రాజకీయ చర్చలకు వీలు కల్పించడం అనే త్రిముఖ వ్యూహంతో ఆ చర్చలు మొదలయ్యాయి. 22 విడతల చర్చలు జరిగినా నిర్వాహకులు ప్రత్యర్థి వర్గాలను చెరోవైపున సమర్థిస్తుండటంతో పెద్దగా పురోగతి సాధ్యపడలేదు. అయితే, పరిస్థితి పూర్తిగా నిరాశాజనకంగా ఏమీ లేదు. సంక్షోభం ముదురుతున్న దశలో మొన్నటి శనివారం మూడు నిర్వాహక దేశాలు ఖతార్ రాజధాని దోహాలో సమావేశమై సిరియాలో కాల్పుల విరమణ, రాజకీయ సంప్రదింపులు, స్వేచ్ఛాయుత ఎన్నికల కోసం ఐక్య రాజ్య సమితి భద్రతామండలి చేసిన 2,254 తీర్మానాన్ని అమలుచేయడంపై ఏకాభిప్రాయానికి రావడం ముదావహం. ఇందుకు సంబంధించిన ఉమ్మడి ప్రకటనపై పైన తెలిపిన మూడు దేశాలతో పాటుగా ఈజిప్ట్, సౌదీ అరేబియా, ఇరాక్, జోర్డాన్, ఖతార్ సంతకాలు చేశాయి. ఇదే అదనుగా ఐరాస చొరవ తీసుకొని సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు దిశగా కృషిచేయాలి. అంతిమంగా స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు వీలైన పరిస్థితులు కల్పించాలి. ప్రపంచ శాంతికి ప్రజాస్వామిక సిరియా హామీగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.

# అత్యంత ఉష్ణ ఏడాదిగా 2024

## భూగోళాన్ని ఈ పరిస్థితుల్లోకి నెట్టేస్తున్న హీట్‌వేవ్, వాతావరణ మార్పులు



జీవకోటికి ప్రాణాధారం సూర్యుడు. సూర్య కిరణాల ప్రసరణతో పుడమి పులకిస్తుంది. అదే పుడమి నేడు భానుడి భగభగలతో అల్లాడుతుంది. గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ వంటి విపరిణామాలే భూమిపై విపరీత ఉష్ణోగ్రతలకు ముఖ్య కారణాలు. గత కొన్ని నెలలుగా హీట్‌వేవ్‌లు, వాతావరణ మార్పుల కారణంగా ప్రతినెలా ఉష్ణోగ్రతలు అమాంతం పెరుగుతూ పోతున్నాయి. వరుసగా గత 17 నెలల్లో చూస్తే 16 నెలల్లో సగటు ఉష్ణోగ్రత అత్యధికంగా నమోదవుతూ రావడం ఆందోళనకరం. ఇలా నెలల తరబడి సగటు ఉష్ణోగ్రతల్లో పెరుగుదల నమోదవడంతో రాబోయే నెలల్లోనూ అధిక ఉష్ణోగ్రతలు పెచ్చరిల్లే ప్రమాదకర ధోరణి కొనసాగనుందని స్పష్టమవుతోంది. పారిశ్రామికీకరణకు ముందునాటితో పోలిస్తే భూతాపంలో పెరుగుదలను 1.5 డిగ్రీ సెల్సియస్‌లోపునకు పరిమితం చేయాలన్న ప్రపంచ దేశాల ప్రతిజ్ఞ ఇప్పుడు నీరుగారిపోతోంది. ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 1.5 డిగ్రీ సెల్సియస్ దాటి నమోదైన తొలి ఏడాదిగా 2024 నిలవనుందని కోపర్నికస్ క్లైమేట్ ఛేంజ్ సర్వీస్(సీ3ఎస్) తాజాగా ప్రకటించింది. 1991-2020 సగటుతో పోలిస్తే ఈ ఏడాది జనవరి-నవంబర్ కాలంలో ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 0.72 డిగ్రీ సెల్సియస్ ఎక్కువ నమోదైంది. నవంబర్‌లో సైతం గతంలో ఎన్నడూలేనంతటి ఉష్ణోగ్రత నమోదైంది. పారిశ్రామిక విప్లవం ముందునాటితో పోలిస్తే ఈ నవంబర్‌లో 1.62 డిగ్రీ సెల్సియస్ అధిక ఉష్ణోగ్రత నమోదైంది.



### 2024 ఏడాది ఎందుకింత వేడి ?


హరితవాయు ఉద్గారాలు అత్యధికంగా వెలువ డటంతోపాటు ఎన్నో కారణాలు ఈ ఏడాది అత్యధిక ఉష్ణోగ్రతలకు కారణాలుగా నిలుస్తున్నా యని నిపుణులు చెబుతున్నారు. అత్యధిక వేడిమిని సముద్రాల ఉపరితల జలాలు పీల్చుకో వడమూ దీనికి మరో కారణం. విచ్చలవిడి మానవ కార్యకలాపాలు, అడవుల నరికివేత, ఎడారీకరణ తదితరాలు ఈ పరిస్థితిని మరింత ఉష్ణ మంటల్లోకి నెట్టేస్తున్నాయి. వాతావరణంలో కలుస్తున్న మీథేన్ స్థాయిలు సైతం గతంలో ఎన్నడూలేనంతగా పెరిగాయి. పారిశ్రామికీకరణ ముందునాటి కాలంతో పోలిస్తే 2023 చివరినాటికి వాతావరణంలో మీథేన్ గాఢత స్థాయి ఏకంగా 165 శాతం పైకెగసిందని, అధిక ఉష్ణోగ్రతకు ఇదీ ఒక కారణమని అధ్యయనకారులు విశ్లేషణ చేశారు. పారిశ్రామికీకరణ ముందునాటి కాలంతో పోలిస్తే ఉపరితల గాలి ఉష్ణోగ్రత ఈ ఏడాది జనవరి-నవంబర్ కాలంలో 1.54 డిగ్రీ సెల్సియస్ ఎక్కువగా ఉంది. "మానవ ప్రేరేపిత వాతావరణ మార్పుల కోసం సహజ ఎల్-నినో పరిస్థితులూ ఉష్ణోగ్రతల విజృంభణకు మరో కారణం" అని సస్టేన్ ల్యాబ్ పారిస్ సీఈఓ డాక్టర్ మినియా ఛటర్జీ వ్యాఖ్యానించారు.

### పరిస్థితి ఇలాగే ఉంటే ఏమౌతుంది?

అధిక ఉష్ణోగ్రత భరించలేని కష్టాలను మోసుకొస్తాయి. పారిశ్రామికీకరణకు ముందునాటితో పోలిస్తే భూతాపోన్నతిలో పెరుగుదల 1.5 డిగ్రీ సెల్సియస్ దాటితే కరువు, అతి భారీ వర్షాలు, వరదలు సాధారణమవుతాయి. ఇది పర్యావరణానికి, మానవునికి హానికరం. మితిమీరిన వేడి కారణంగా పంటకు నష్టం వాటిల్లుతుంది. దిగుబడి దారుణంగా పడిపోతుంది. జీవజాతులకూ నష్టమే. సాధారణ ఉష్ణోగ్రతల్లో బతికే జీవులు మనుగడ సాధించడం కష్టం. చిన్న జీవుల ఉనికే ప్రశ్నార్థకమవుతుంది. వన్యప్రాణుల సంఖ్య తగ్గుతుంది. హీట్‌వేవ్‌ల కారణంగా హౌలర్ కోతులు, చిన్న పక్షులు అంతరించిపోతాయి. ఉష్ణోగ్రతల్లో వైరుధ్యం కారణంగా జీవవైవిధ్యం దెబ్బతింటుంది. పక్షుల ఎదుగుదల తగ్గుతుంది. " ఉభయచర జీవులు పొదిగే క్రమంతోపాటు ఎండా, వానా, చలికాలాల మధ్య ఉన్న సరిహద్దు రేఖలు చెరిగిపోతాయి. అధిక వేడిమికి పాలిచ్చే జంతువుల మనుగడా కష్టమవుతుంది" అని ది హ్యాబిటెంట్స్ ట్రస్ట్ సారథి రిషికేశ్ చవాన్ చెప్పారు.

### సముద్ర ఉష్ణోగ్రతలూ పైపైకి..

ఈ ఏడాది సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు గతంతో పోలిస్తే పెరిగాయి. ఎక్కువ రోజుల పాటు సముద్ర ఉష్ణోగ్రతలు అధిక స్థాయిల్లో కొనసాగితే పగడపు దిబ్బల ఉనికే ప్రశ్నార్థకమవుతుంది. వేడి పెరిగితే సముద్ర జీవావరణానికి సంబంధించిన ఆహారవలయంలో కీలక పాత్రపోషించే ఈ పగడపు దీవులు కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా అంతర్ధాన మవడం ఖాయం. అట్లాంటిక్, పసిఫిక్, హిందూ మహాసముద్రాల్లోని 77 శాతం పగడపు దిబ్బల వద్ద అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉష్ణోగ్రతల్లో పెరుగుదల ధోరణికి అడ్డుకట్టవేయకపోతే మళ్లీ పూడ్చలేని నష్టం జరుగుతుందని ప్రపంచ వాతావరణ సంస్థ హెచ్చరించింది.



## బయ్యారం స్టీల్ ప్లాంట్ ఇక లేనట్లేనా?



హైదరాబాద్ : బీజేపీ తెలంగాణ పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి, ప్రేమ ఉన్నా తక్షణమే బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ కవిత డిమాండ్ చేశారు. బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు ముడి ఇనుము నిల్వల కేటాయింపుపై లోక్ సభలో చర్చ జరిగింది. ఆ చర్చ సందర్భంగా కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడంపై కీలక వ్యాఖలు చేశారు. కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కవిత ఎక్స్ వేదికగా స్పందించారు. 'బయ్యారం ఉక్కు - తెలంగాణ హక్కు' అంటూ తెలంగాణ ఉద్యమ సమయం నుంచి కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రం రాకముందే 2013లోనే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు కేసీఆర్ లేఖ రాశారు. లక్షా 41 వేలకు పైగా ఎకరాల్లో 300 మిలియన్ టన్నులకుపైగా ఐరన్ ఓర్ నిల్వలు ఉన్నాయి. అక్కడ ఉక్కు పరిశ్రమ వస్తే స్థానికంగా ఉపాధి అవకాశాలు ఉద్యోగాలు పెరుగుతాయి అన్నది కేసీఆర్ ఆలోచన. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని రాష్ట్ర విభజన చట్టంలో ఉంది. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న చట్టాన్ని మాత్రం అమలు చేయాల్సిందే. 10 సంవత్సరాలకు పైగా అధికారంలో ఉన్న బీజేపీ హామీని అమలు చేయడం లేదు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారు. ఐరన్ ఓర్ నాణ్యత నేపథ్యంలో ఉక్కు పరిశ్రమ సాధ్యం కాదని బీజేపీ ప్రభుత్వం సాకు చూపిస్తోంది. ఇక్కడ ప్లాంట్ ఏర్పాటు సాధ్యం కావడానికి అవసరమైన మరో 100 మిలియన్ టన్నుల ఐరన్ ఓర్‌ను ఛత్తీస్ ఘడ్ నుంచి తీసుకువచ్చేందుకు కూడా ఆ రాష్ట్ర ప్రభుత్వంతో కేసీఆర్ మాట్లాడారు. బీజేపీ తెలంగాణ పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి, ప్రేమ ఉన్నా తక్షణమే బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలి ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కాదని పార్లమెంటు సాక్షిగా తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించడం బాధాకరం. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బిజెపి ఎంపీలను గెలిపిస్తే ఒక్కరు కూడా స్పందించకపోవడం శోచనీయం. ప్రస్తుత మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గతంలో ఎంపీగా ఉన్న సమయంలో ఉక్కు పరిశ్రమ కోసం డిమాండ్ చేశారు. కానీ ఇప్పుడు మాత్రం మాట్లాడటం లేదు. బీజేపీ కేంద్రంపై, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి ఉక్కు పరిశ్రమలు ఏర్పాటు చేయించాలి' అని డిమాండ్ చేశారు.

## హథ్రాస్ అత్యాచార బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించిన రాహుల్‌గాంధీ



హథ్రాస్ : లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ గురువారం హథ్రాస్ అత్యాచార బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించేందుకు బూల్గర్హి గ్రామానికి వెళ్లారు. అయితే రాహుల్ పర్యటనపై బిజెపి నేత బల్దేవ్ సింగ్ ఔలాఖ్ అభ్యంతరం తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ వీడియోను పోస్టు చేశారు. 'హథ్రాస్ సమస్యను సిబిఐ క్లోజ్ చేసింది. మరి రాహుల్‌గాంధీ ఇప్పుడు అక్కడకు వెళ్లాల్సిన అవసరం ఏమిటి? దేశవ్యాప్తంగా ఆయన ఎందుకు అరాచకత్వాన్ని వ్యాప్తి చేయాలనుకుంటున్నారు? యోగి ఆదిత్యనాథ్ మరోసారి సిఎం అయ్యేవరకు.. యుపిలో ఎన్ని పర్యటనలు చేసినా ఎలాంటి మార్పు కనిపించదు. రాహుల్ మీరు నిరాశకు గురయ్యారు. హథ్రాస్ కేసును సిబిఐ దర్యాప్తు చేసిందని కూడా మీకు తెలియదు. ప్రస్తుతం ఈ కేసు కోర్టులో నడుస్తోంది. మీరు కొన్నిసార్లు సంభాల్, అలీఘర్‌ను సందర్శించాలనుకుంటున్నారు. మీరు పూర్తిగా పట్టాలు తప్పారు' అని ఔలాఖ్ ఆ వీడియోలో పేర్కొన్నారు. కాగా, నేడు మౌలిక సదుపాయాల పరంగా, శాంతిభద్రతపరంగా ఉత్తరప్రదేశ్ దేశంలో నెంబర్‌వన్‌గా ముందుకు సాగుతోందని ఔలాఖ్ అన్నారు. 2020లో ఉత్తరప్రదేశ్‌లోని హథ్రాస్‌లో ఓ దళిత మహిళపై సామూహిక అత్యాచారం జరిగింది. ఈ ఘటనలో అత్యాచార బాధితురాలు తీవ్రంగా గాయపడి సెప్టెంబర్ 29న ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో చనిపోయించింది. ఆమె చనిపోయిన తర్వాత కూడా కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా పోలీసులు దహనం చేశారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. రాహుల్‌గాంధీ ఆ ఘటన జరిగిన తర్వాత హథ్రాస్‌కు వెళ్లి బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించారు. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం బాధితురాలి కుటుంబంపై దౌర్జన్యానికి పాల్పడిందని ఆరోపించారు.

## ఆరు నెలల పాలనలో అనేక అడుగులు వేశాం

### ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరుస్తున్నాం




**అమరావతి,:**ఆరు నెలల పాలనలో అనేక అడుగులు వేశామని, ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరుస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచిన సందర్భంగా చంద్రబాబు ఎక్స్ లో పోస్టు చేశారు. "రాష్ట్ర ప్రజల బలమైన కోరికతో ఆవిర్భవించిన ప్రజా ప్రభుత్వ పాలనలో ఆరు నెలలు గడిచింది. నిర్బంధంలో, సంక్షోభంలో, అభద్రతలో గడిపిన ఐదేళ్ల కాలాన్ని ఒక పీడకలగా భావించి తమ అభివృద్ధి కోసం, తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారు. బాధ్యతలు చేపట్టిన తొలి క్షణం నుంచి ప్రజల ఆశలను, ఆకాంక్షలను తీర్చేందుకు నేను, నా మంత్రివర్గ సహచరులు కృషి చేస్తున్నాం. ఈ ఆరు నెలల్లో గాడి తప్పిన వ్యవస్థల్ని సరిదిద్దాం. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టాం. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సుపరిపాలనతో వేగవంతమైన నిర్ణయాలతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాం. 'రాష్ట్రమే ఫస్ట్ ప్రజలే ఫైనల్' అనే నినాదంతో ప్రతిక్షణం ప్రజలకు మంచి చేసేందుకు పనిచేస్తున్నాం. చేయాల్సింది ఎంతో ఉందనే బాధ్యతను గుర్తెరిగి ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. మీ ఆశీస్సులు, భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర - 2047 విజన్ తో ఆంధ్రప్రదేశ్ ను నెంబర్ 1 గా నిలబెడతాం." అని పోస్టులో పేర్కొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ పైన సీఎం సీరియస్..!



**అమరావతి,:** స్కిల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ పైన ఏపీ సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. మంగళగిరి లో స్కిల్ సెన్సస్ చేసాం. మంగళగిరి, తాడేపల్లి లకి చాలామంది వలస వస్తారు. అయితే స్కిల్ సెన్సస్ అనేది ప్రస్తుతానికి ఆప్షనల్ అని అన్నారు. స్కిల్ సెన్సస్ ఆరు నెలల్లో అవ్వాల్సినది ఇంకా కాలేదు. స్కిల్ సెన్సస్ ఎప్పటి లోగా పూర్తి చేస్తారనేది తెలియాలి. ఆఫ్ లైన్, ఆన్ లైన్ డిగ్రీలను గుర్తించాలి అన్నారు. అలాగే ఎడ్యుకేషన్ విషయంలో చాలా స్లో గా ఉన్నారు. స్కిల్ లో లేదా ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో ఏదో లోపం ఉంది. స్కిల్ డెవలప్మెంట్ లో రిజల్ట్ చాలా డల్ గా ఉంది. స్కిల్ కోసం కేంద్ర పథకంలో రిజిష్టర్ చేసే వారిని మానిటర్ చేయాలి అని సూచించారు. ఇక డీఎస్సీ మీటింగ్ లు తగిన విధంగా జరగలేదు. ఈ విషయంపై కలెక్టర్లు దృష్టి పెట్టాలి. సచివాలయాల ద్వారా టెక్నికల్ స్కిల్స్ పెంచాలి స్ని స్పష్టం చేసారు.

# ప్రజాధనమే హారతి కర్పూరం

- పార్లమెంట్ సమావేశాలకు నిమిషానికి రూ.2.50 లక్షల ఖర్చు
- ఉభయ సభల్లో నిర్మాణాత్మక చర్చలు ఊసే లేదు
- గౌతమ్ అదానీ, జార్జి సోరోస్ వ్యవహారంపై నిత్యం రగడ
- ప్రజా సమస్యలను పట్టించుకోని చట్టసభ సభ్యులు



ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక చర్చలకు, ప్రభుత్వ విధానాల రూపకల్పనకు, చట్టాల తయారీకి వేదిక కావాల్సిన చట్టసభలు నిష్ప్రయోజనంగా మారుతుండడం ప్రజాస్వామ్యవాదులను ఆవేదనకు గురి చేస్తోంది. పన్ను చెల్లింపుదార్ల సొమ్ముతో నడిచే పార్లమెంట్‌లో వారి బాగోగులపై మాట్లాడేవారే కనిపించకుండాపోవడం విస్మయం కలిగిస్తోంది. అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదాలు, నినాదాలు, నిరసనలు తప్ప జనం ఎదుర్కొంటున్న ఇబ్బందుల, వారి కష్టాలకు చట్టసభల్లో స్థానం దక్కడం లేదు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో పరిస్థితి మరింత దిగజారడం గమనార్హం. ఈ సమావేశాలు నవంబర్ 25న ప్రారంభమయ్యాయి. ఈనెల 20వ తేదీన ముగియనున్నాయి. అంటే మరో 9 రోజుల సమయమే మిగిలింది. మధ్యలో రెండు రోజులు సెలవులు ఉన్నాయి. ఇప్పటిదాకా పార్లమెంట్‌లో సరైన చర్చే జరగలేదు. గౌతమ్ అదానీ, జార్జి సోరోస్ వ్యవహారంపై ఇరుపక్షాలు గొడవలు పడడంతోనే సమయమంతా వృథాగా గడిచిపోయింది. దేశంలో నానాటికీ పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, వాతావరణ కాలుష్యంపై పార్లమెంట్‌లో చర్చ జరుగుతుందని, ప్రభుత్వం నుంచి ఏదైనా పరిష్కార మార్గం లభిస్తుందని వెయ్యి కళ్లతో ఎదురు చూసిన ప్రజలకు నిరాశే మిగులుతోంది.

### సొమ్ము వెచ్చిస్తున్నా ఫలితం సున్నా

ప్రజలు కట్టే పన్నుల సొమ్ముతోనే పార్లమెంట్ కార్యకలాపాలు జరుగుతాయి. ఎంపీల వ్యవహార శైలికి అదే ప్రజలు బాధితులుగా మారుతున్నారు. పేదల సమస్యలు ఎప్పటికీ చర్చకు రాకుండాపోతున్నాయి. ఒక్క నిమిషం పార్లమెంట్ సమావేశాలు జరగాలంటే రూ.2.50 లక్షలు ఖర్చవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంత సొమ్ము వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితం మాత్రం సున్నా. చర్చించాల్సిన బిల్లులు, తీసుకురావాల్సిన చట్టాలు ఎన్నో ఉన్నప్పటికీ ఎంపీలు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తూ అదానీ, సోరోస్ వివాదంతో కాలం గడిపేస్తుండడం గమనార్హం. ప్రజలను ప్రజాప్రతినిధులే శిక్షిస్తున్నారని, అందుకు మరొకరు అవసరం లేదని రాజకీయ వ్యాఖ్యాత కమలేష్ సింగ్ ఆక్షేపించారు. ఎంపీల వల్ల విలువైన ప్రజాధనం, సమయం వృథా అవుతున్నాయని విమర్శించారు. పార్లమెంట్‌లో అనవసర విషయాలపై సమయం వెచ్చిస్తూ ముఖ్యమైన అంశాలను పక్కనపెడుతున్నారని తప్పుపట్టారు. కొన్నిసార్లు ఎలాంటి చర్చ జరగకుండానే బిల్లులు చట్టాలుగా మారిపోతున్నాయని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది మంచి పరిణామం కాదని అన్నారు.


### ఇదేనా జవాబుదారీతనం?

ప్రజలకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన వేదిక పార్లమెంట్. ప్రభుత్వం జవాబుదారీగా ఉండాలి. పార్లమెంట్ కార్యకలాపాలు జరగపోవడంతో ప్రజా సమస్యలపై సమాధానం చెప్పకుండా తప్పుకొనే అవకాశం పాలకులకు లభిస్తోందని, జవాబుదారీతనం ఎక్కడా కనిపించడం లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ మధ్య వివాదంతో ఇతర పార్టీల సభ్యులకు మాట్లాడే వెలుసుబాటు దక్కడం లేదు. కొత్తగా ఎన్నికైన సభ్యులు పార్లమెంట్‌లో మాట్లాడాలని ఆరాటపడుతున్నప్పటికీ వారిని పట్టించుకొనే నాథుడే ఉండడం లేదు. లోక్‌సభ, రాజ్యసభలో అదానీ అంశాన్ని కాంగ్రెస్ లేవనెత్తుతుండగా, దాని పోటీగా బీజేపీ ఎంపీలు జార్జి సోరోస్‌ను ప్రస్తావిస్తున్నారు. మరోవైపు అదానీ, సోరోస్ కాకుండా దేశ సమస్యలపై చర్చ జరగాలని కోరుకుంటున్నామని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ డింపుల్ యాదవ్ చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ ఇప్పటికైనా పట్టువీడాలని సూచించారు. పార్లమెంట్‌ను కాంగ్రెస్, బీజేపీలు హైజాక్ చేస్తున్నాయని తృణమూల్ కాంగ్రెస్ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ మండిపడ్డారు. ప్రాంతీయ పార్టీలు ఉన్నాయన్న సంగతే అవి మర్చిపోతున్నాయని ధ్వజమెత్తారు.

### బూడిదలో పోసిన పన్నీరు

పార్లమెంట్ సమావేశాల్లో ఒక నిమిషం వృథా అయ్యిందంటే రూ.2.50 లక్షలు బూడిదలో పోసిన పన్నీరు అయినట్లేనని 2012లో అప్పటి పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి పవన్ బన్సల్ చెప్పారు. 2021లో పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిష్టంభన కారణంగా రూ.133 కోట్ల ప్రజాధనం వృథా అయినట్లు అప్పట్లో నిపుణులు లెక్కగట్టారు. మరోవైపు పార్లమెంట్ భేటీలు నానాటికీ కుదించుకుపోతున్నాయి. 1952 నుంచి 1957 వరకు కొనసాగిన తొలి లోక్‌సభ కాలంలో ప్రతిఏటా సగటున 135 రోజుల చొప్పున పార్లమెంట్ సమావేశాలు జరిగాయి. 2019 నుంచి 2024 దాకా మనుగడలో ఉన్న 17వ లోక్‌సభ కాలంలో సగటున ఏటా 55 రోజులపాటే పార్లమెంట్ సమావేశాలు జరిగాయి.

## డబ్ల్యూహెచ్‌వో ఊహించిన ఆ ప్రాణాంతక మహమ్మారి ఇదేనా?



అంతుచిక్కని వ్యాధి మధ్య ఆఫ్రికా దేశం కాంగోను వణికిస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఈ వ్యాధి ఎలా వ్యాప్తి చెందుతుందో ఇప్పటిదాకా ఓ అంచనాకి రాలేకపోయింది. ఇప్పటిదాకా ఈ వ్యాధి బారినపడి 31 మంది చనిపోగా.. అందులో పిల్లలే ఎక్కువమంది ఉండడం ఆందోళనకు గురి చేస్తోంది. ఫ్లూ తరహాలో విజృంభిస్తూ.. శ్వాసకోశ సమస్యలతో మరణాలకు కారణమవుతోందని ఈ వ్యాధిపై వైద్య నిపుణులు ఓ అంచనాకు వచ్చారు. మరోవైపు ప్రపంచ ఆరోగ్య సంస్థ దృష్టికి ఈ అంతుచిక్కని వ్యాధి విషయం చేరింది. నవంబర్ 29వ తేదీన కాంగో ఆరోగ్య శాఖ.. డబ్ల్యూహెచ్‌వోకి ఈ వ్యాధి గురించి నివేదిక ఇచ్చింది. ఇప్పటికే దర్యాప్తు నడుస్తోంది. దర్యాప్తులో ఆఫ్రికా సీడీసీ(వ్యాధుల నియంత్రణ-నిర్మూలన) కూడా భాగమైంది. అయితే ఇన్నిరోజులు గడిచినా వ్యాప్తికి గల కారణాలపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటిదాకా స్పష్టమైన ప్రకటన చేయలేదు. దీంతో ఈ వ్యాధిని డిసీజ్ గా పరిగణిస్తున్నారు.

ఏమిటీ డిసీజ్ ఎక్స్

కరోనా తర్వాత ప్రపంచవ్యాప్తంగా మరో మహమ్మారి విజృంభణ ఉండొచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ గత కొంతకాలంగా అంచనా వేస్తోంది. శరవేగంగా వ్యాపిస్తూ మనుషులకు ప్రాణాంతకంగా(హైరిస్క్ రేటు) మారవచ్చని అభిప్రాయపడుతోంది. ఈ క్రమంలోనే ఆ ముందస్తు మహమ్మారికి 'డిసీజ్ ఎక్స్'గా నామకరణం చేసింది. ఆపై దానిని ఎబోలా, జికా వైరస్ సరసన జాబితాలో చేర్చింది. అయితే.. డిసీజ్ ఎక్స్‌కు ఏ వైరస్ కారణం కావొచ్చనే దానిపై డబ్ల్యూహెచ్‌వో ఇప్పటిదాకా ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. కానీ, కోవిడ్ తరహాలోనే శ్వాసకోశ సంబంధమైనదే అయ్యి ఉండొచ్చని మాత్రం నిపుణులు అంచనా వేస్తున్నారు.

సంబంధిత వార్త: డిసీజ్ ఎక్స్ ప్రభావం కరోనా కంటే ఎన్ని రేట్లంటే..

ఆలోపు వ్యాక్సిన్ సిద్ధం!

డిసీజ్ ఎక్స్‌పై ఓవైపు ఆందోళనలు నెలకొంటున్న వేళ.. మరోవైపు వ్యాక్సిన్‌ను తయారు చేసే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ కోవిడ్-19 వ్యాక్సిన్‌లోనే మార్పులు చేస్తోందని తెలుస్తోంది. అలాగే.. భవిష్యత్తులో రాబోయే మహమ్మారి కోసం మరిన్ని వ్యాక్సిన్‌లను సిద్ధం చేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

### కాంగోలో విజృంభిస్తోంది ఏంటి?

మారుమూల కువాంగో నుంచి అంతుచిక్కని వ్యాధి విజృంభణ మొదలైందని ఆ దేశ ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఇప్పటిదాకా 406 కేసులు నమోదుకాగా.. 31 మంది చనిపోయారు. మృతుల్లో పిల్లలు ఎక్కువగా ఉన్నారు. అయితే పాతికేళ్లలోపు వాళ్లలోనే లక్షణాలు ఎక్కువగా బయటపడుతున్నాయి. అయితే ఈ వ్యాధి ఎలా వ్యాప్తి చెందుతుందో అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు.

కాంగో కొత్త వ్యాధి లక్షణాలు
జ్వరం-తలనొప్పి
దగ్గు,జలుబు-ఒళ్లు నొప్పులు

అయితే.. కాంగోలో అంతుచిక్కని వ్యాధి రికార్డుల్లోని తీవ్రస్థాయిలో కేసులను పరిశీలించిన డబ్ల్యూహెచ్‌వో నిపుణుల బృందం.. పౌష్టికాహార లోపాన్ని గుర్తించినట్లు చెబుతోంది. చనిపోతున్నవాళ్లలో శ్వాసకోశ ఇబ్బందులు, రక్తహీనత సమస్యలను గుర్తించినట్లు వెల్లడించింది. అలాగే వ్యాధి వ్యాప్తి చెందుతున్న ప్రాంతాల్లో ఆహార కొరత, తక్కువ వ్యాక్సినేషన్ నమోదు, పరీక్షలకు.. వైద్యానికి సరైన వసతులు లేకపోవడం కూడా గుర్తించినట్లు ఓ నివేదిక ఇచ్చింది. అయితే కాంగోలో విజృంభిస్తోందని డిసీజ్ ఎక్స్ యేనా? దాని తీవ్రత ఏంటి? వ్యాప్తి రేటు తదితర అంశాలపై ల్యాబోరేటరీ పరీక్షలు నిర్వహించాల్సి ఉందని, ఆ తర్వాతనే(అదీ దశలవారీగా) ఈ వ్యాధి విజృంభణకు గల కారణాలపై కచ్చితమైన నిర్ధారణకు రాగలమని ఆ బృందం స్పష్టత ఇచ్చింది.

# రైజింగ్ తెలంగాణ



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి సరిగ్గా ఏడాది పూర్తయింది. ఈ క్రమంలో ఆ సర్కారుకు, దాని సారథి రేవంత్‌కు, ఆయన మంత్రివర్గ సహచరులకు అభినందనలు, శుభాకాంక్షలు. ఈ ఏడాది కాలంలో తెలంగాణలో ప్రజాస్వామిక వాతావరణాన్ని కల్పించటం ద్వారా ప్రజా పాలనను తీసుకొచ్చామంటూ ప్రభుత్వం చెబుతోంది. కొన్ని విషయాల్లో ఇది వాస్తవమే. వారంలో మూడు నాలుగు రోజులు ముఖ్యమంత్రి సచివాలయంలో కార్యకలాపాలు, సమీక్షలు నిర్వహించటం, ప్రజా ప్రతినిధులు, ప్రతిపక్షాలను కలవటం, హైదరాబాద్‌తోపాటు జిల్లాల్లోనూ ప్రజావాణిని నిర్వహించి, అర్జీలు స్వీకరించటం, ధర్నాచౌక్‌లో ఆందోళనలకు అవకాశమివ్వటం తదితరాంశాలు ఈ కోవలోనివే. లగచర్ల భూ సేకరణ నిర్ణయం నుంచి ప్రభుత్వం వెనక్కి తగ్గటం కూడా హర్షించదగ్గదే. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన్నే జీతాలు, 50 వేలకు పైబడి ఉద్యోగ నియామకాలు, రైతు రుణమాఫీకి పూనుకోవడం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు ప్రభుత్వానికి సానుకూ లాంశాలు. ఈ ఏడాది కాలంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు సన్నాహాలు, పలు కంపెనీలతో ఒప్పందాలు, పెట్టుబడులను ఆహ్వానించటం, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ మొదలైనవి తమ ఘనతలుగా సీఎం రేవంత్ చెబుతున్నారు. ఇవన్నీ నాణేనికి ఒకవైపు. ఇక రెండో వైపు చూస్తే గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనలు, సర్పంచుల ధర్నాలు, ఆశాల ముట్టడులు, విద్యార్థుల ఆత్మహత్యలపై విద్యార్థి సంఘాల గర్జనలు సర్కారును కొంతలో కొంత ఇరకాటంలో పెట్టాయని చెప్పక తప్పదు. వీటిలో కొన్ని రాజకీయ ప్రేరేపితం వల్లే సంభవించాయన్న ఆరోపణలూ ఉన్నాయి. గురుకులాల్లో కొనసాగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వం ఓ ఉన్నతస్థాయి కమిటీ వేసింది, దాని రిపోర్టు వస్తేగానీ నిజానిజాలు నిగ్గుతేలవు. కానీ ఆరు గ్యారెంటీల అమలుపై తగినంత శ్రద్ధ పెట్టకపోవటం, నిధుల్లేవనే సాకుతో వాటిపై కాలయాపన చేయటాన్ని రాష్ట్ర ప్రజానీకం నిశితంగా గమనిస్తోంది. 'నిధుల్లేవనే సాకుతో ఆరు గ్యారెంటీల అమలును విస్మరించబోం, వాటిని కచ్చితంగా అమలు చేసి తీరతాం' అంటూ మంత్రి పొంగులేటి స్పష్టం చేసినా'వాటిని ఎప్పటిలోగా, ఎలా అమలు చేస్తారు' అనే ప్రశ్న ఉదయించక మానటం లేదు. ఏడాది కాలంగా ప్రభుత్వం చెబుతున్న అప్పులు, వాటికి వడ్డీలు, వాటిపై శ్వేతపత్రాల నేపథ్యంలో ఇన్ని అప్పులున్నప్పుడు సంక్షేమ పథకాలను ఎలా నిర్వహిస్తారనే సందేహం వ్యక్తమవుతోంది. దీనిపై స్పష్టతనిచ్చి, సమాధానం చెప్పాల్సిన బాధ్యత సర్కారుదే. పదేండ్ల బీఆర్ఎస్ పాలనను చూసి, విసిగిపోయిన తెలంగాణ ప్రజానీకం అనేక ఆశలు, ఆకాంక్షలతో కాంగ్రెస్‌కు పట్టంగట్టింది. ఏడాది వరకూ వాటిపై ఓపిక పట్టిన వివిధ తరగతులు మెల్లగా ఆందోళనల బాట పడుతున్న వైనాన్ని మనం విస్మరించకూడదు. డీఎస్సీ-2008 బాధితులు, పోడు రైతులు, చేనేత కార్మికులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు, ఆశాలు, అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజనం కార్మికులు, వికలాంగులు, మహిళలు తమ సమస్యలను పరిష్కరించాలని సర్కారుకు మొరపెట్టుకుంటున్నారు. వీరేగాక ఇతర అనేక సెక్షన్ల ప్రజానీకం డిమాండ్ల సాధన కోసం గొంతెత్తుతున్నారు. తమది ప్రజాపాలన అని చెప్పుకుంటున్న రేవంత్ ప్రభుత్వం వీటిపై తక్షణం దృష్టి సారించాలి. అన్నప్రాసన్నాడే శిశువు ఆవకాయ పచ్చడి తినలేదు.. కానీ తొలి జన్మదినోత్సవం జరుపుకునే నాటికి కనీసం గోరు ముద్దలైనా తినాలి కదా..? ఇప్పుడిదే ప్రశ్న తెలంగాణ జనాల మదిలో మెదులుతోంది. ఈ వాస్తవాన్ని గమనించి, కాంగ్రెస్ సర్కారు అర్థవంతమైన చర్చలు, సంప్రదింపులు, సమాలోచనలతో సహేతుకమైన ప్రణాళికలు వేసుకుని ముందుకు సాగాలి. అన్నింటికన్నా ముఖ్యమైనది ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించడం అవసరం. 'అధికారపక్షంగా మేం విజ్ఞతతో, బాధ్యతతో, దక్షతతో వ్యవహరిస్తాం' అంటూ 2014లో అధికారంలోకి వచ్చిన కొత్తలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్ఘాటించారు. కానీ ఆచరణలో దాన్ని అమలు చేయని కారణంగా ఆయన ఇప్పుడు ఫామ్‌హౌస్‌కే పరిమితం కావాల్సిన దుస్థితి. 'రైజింగ్ తెలంగాణ' అంటూ ఏడాది పాలన పూర్తి చేసుకున్న రేవంత్ ప్రభుత్వానికి ఆ పరిస్థితి రాకూడదని కోరుకుందాం. ఈ కోరిక నెరవేరాలంటే కాంగ్రెస్ సర్కారు పెద్దలు తామిచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టి, వ్యక్తిగత విమర్శలు, దూషణలు, భాషణలను తగ్గించాలి. అప్పుడే 'రైజింగ్ తెలంగాణ' అనే టైటిల్‌కు నిజమైన సార్థకత చేకూరుతుంది. అలా చేసినప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండో ఏడాది ఉత్సాహంగా ప్రారంభమవుతుంది.

# చీరకట్టులో బాపుబొమ్మలా కావ్య థాపర్





టాలీవుడ్ లో కమర్షియల్ హీరోయిన్ గా వరుస సినిమాలు చేస్తోన్న ముద్దుగుమ్మ కావ్య థాపర్. రీసెంట్ గా ఈ బ్యూటీ గోపీచంద్ 'విశ్వం' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అయితే కావ్య థాపర్ కి టైం సరిగా కలిసి రావడం లేదని చెప్పొచ్చు. అందుకే స్టార్ హీరోలతో మూవీస్ చేస్తోన్న బ్యాక్ టూ బ్యాక్ డిజాస్టర్స్ అందుకుంటుంది. కావ్య థాపర్ హీరోయిన్ గా నటించిన 'ఈగల్', 'ఊరు పేరు భైరవకోన', 'డబుల్ ఇస్మార్ట్', 'విశ్వం' ఈ ఏడాది రిలీజ్ అయ్యాయి. అయితే ఈ సినిమాలన్నీ డిజాస్టర్ అయ్యాయి. సినిమాలలో గ్లామర్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకున్న కూడా కావ్య థాపర్ కి ఏ మాత్రం కలిసి రాలేదని చెప్పాలి. అయితే ఈ సినిమాలు ఫ్లాప్ అయిన కావ్య థాపర్ ఇండస్ట్రీలో అందరి దృష్టిలో పడింది. దీంతో టైర్ 2 హీరోలకి ఆమె ఛాయస్ గా మారింది. ఆమె మరికొన్ని కమర్షియల్ సినిమాలకి కూడా హీరోయిన్ గా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందనే టాక్ వినిపిస్తోంది. డిజిటల్ ఎంట్రీ కూడా ఇచ్చిన కావ్య థాపర్ 2023లో విజయ్ సేతుపతి ఫర్జీలో నటించింది. ఈ సిరీస్ కి మంచి టాక్ వచ్చింది. ఇదిలా ఉంటే కావ్య థాపర్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా తన అప్డేట్స్ తో పాటు గ్లామర్ ఫోటోలని కూడా కావ్య థాపర్ ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ ఉంటుంది. ఈ ఫోటోలకి లక్షల్లో లైక్స్ వస్తాయి. ఎప్పుడు గ్లామర్ అవుట్ ఫిట్స్ తో కనిపించే కావ్య థాపర్ సడెన్ గా చక్కనైన చీరకట్టులో మెస్మరైజ్ చేసే ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. వైట్ కలర్ చీరలో ఆమె అచ్చమైన తెలుగమ్మాయిలా, అందమైన బాపు బొమ్మలా ఉందనే మాట వినిపిస్తోంది. నెటిజన్లు కూడా కావ్యా థాపర్ ఫోటోపై ఇంటరెస్టింగ్ కామెంట్స్ చేస్తున్నారు. ఇలా ట్రెడిషనల్ స్టైల్ క్యారెక్టర్ కావ్య థాపర్ కి పడితే కచ్చితంగా ఆకట్టుకుంటుందని అనుకుంటున్నారు. ఒక్క సినిమాతో కమర్షియల్ బ్రేక్ పడితే ఆమె టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా మారిపోతుందని అంటున్నారు. ఈ ఏడాది ఆమెకి ఏ విధంగా కలిసి రాలేదు. వచ్చే ఏడాది అయిన కావ్య థాపర్ కెరియర్ ని టర్న్ చేసే సినిమా పడుతుందేమో వేచి చూడాలి.



# అందచందాల హరిణి రాశిఖన్నా.. లెహంగాలో హీటెక్కిస్తోంది





సౌత్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను సొంతం చేసుకున్న రాశిఖన్నా తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటోలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ఆకుపచ్చ లెహంగా, స్టైలిష్ జ్యూయలరీతో అట్రాక్టివ్‌గా కనిపిస్తున్న ఈ ఫోటోలు ఆమె అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సింపుల్ లుక్‌లోనూ గ్లామరస్ గా అండ్ స్టైలిష్‌గా కనిపించడం రాశి ప్రత్యేకత. / ఈ ఫోటోల్లో రాశి ఆకుపచ్చ రంగు లెహంగాలో ఎంతో అందంగా కనిపించింది. ముఖంలో ఆనందం, కళ్లలో విన్నమ్రత, ఆమె స్టైల్‌లో ఉన్న ఆ హావభావాలు ఒక్కసారి చూస్తే మరిచిపోలేని విధంగా మనసు కట్టిపడేస్తాయి. ఈ లుక్‌తో పాటు ఆమె పోజులు, తన ఎక్స్‌ప్రెషన్స్ అచ్చంగా రాశిఖన్నా గ్లామర్‌కు కొత్త ఆభరణాలుగా కనిపిస్తున్నాయి. రాశిఖన్నా కేవలం గ్లామర్‌కు మాత్రమే పరిమితం కాకుండా, తన భిన్నమైన నటనతో తెలుగు, తమిళం, హిందీ చిత్రాల్లో ప్రాధాన్యతగల పాత్రలు పోషిస్తూ ఎదుగుతోంది. ఇటీవల వచ్చిన 'అరణ్మనై 4' సినిమాతో తమిళ ప్రేక్షకులను మళ్లీ ఒకసారి తన వైపుకు తిప్పుకుంది. ఈ సినిమా కమర్షియల్‌గా కూడా మంచి సక్సెస్ సాధించి రాశికి మరింత గుర్తింపు తీసుకొచ్చింది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రాశి తరచూ ఇలా ఫోటోషూట్లను షేర్ చేస్తూ తన ఫాలోవర్స్‌ని ఉత్సాహపరుస్తుంటుంది. ఈ తాజా ఫోటోషూట్‌పై నెటిజన్ల నుంచి పాజిటివ్ కామెంట్స్ వెల్లువెత్తుతున్నాయి. ఈ ఫోటోల్లోని ఆమె ఘాటైన లుక్స్ చూస్తే స్టార్ హీరోలతో జత కట్టే అవకాశాలు త్వరలోనే రాశిఖన్నా దరి చేరుతాయని అభిమానులు ఆశిస్తున్నారు.

# అషు రెడ్డి.. గ్రీన్ డ్రెస్సులో స్టన్నింగ్ గ్లామర్ ట్రీట్



సోషల్ మీడియా ఫాలోవర్స్‌కు ప్రత్యేకంగా పరిచయం అవసరం లేని పేరు అషు రెడ్డి. తాను చేసిన డబ్ స్మాష్ వీడియోలతో మొదలైన ఈమె ప్రయాణం ఇప్పుడు సోషల్ మీడియాలో హీటెక్కించే వరకు వచ్చింది. డబ్ స్మాష్ వీడియోలతో తనకంటూ ఓ క్రేజ్‌ను తెచ్చుకుని, తర్వాత చల్ మోహనరంగా సినిమాలో చిన్న పాత్రలో కనిపించిన అమ్మడు బిగ్ బాస్ తెలుగు సీజన్ 3 లో తన ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుంది. అషు తన ఆటతీరుతో ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా, ఈ షో ద్వారా యువతలో మరింతగా ఫేమస్ అయింది. తాజాగా అషు రెడ్డి ఆమ్‌స్టర్‌డామ్‌లో తాను తీసుకున్న పలు ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. పచ్చ రంగు బాడీకాన్ డ్రెస్‌లో అషు స్టైలిష్ లుక్స్‌తో గ్లామరస్ గా కనిపించింది. "ఇట్స్ లిటిల్ బిట్ హాట్ ఇన్ వింటర్" అంటూ క్యాప్షన్ పెట్టి, ఆమె స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో తన అందాన్ని హైలైట్ చేస్తోంది. వింటర్ సీజన్ అయినా, అషు తన ప్రత్యేకమైన లుక్‌తో అభిమానుల హృదయాలను కొల్లగొడుతోంది. ఈ ఫోటోలు పోస్ట్ చేసిన కొద్దిసేపటికే 33 వేలకుపైగా లైక్స్, వేలల్లో కామెంట్లు వచ్చాయి. అభిమానులు ఆమె లుక్ ను ప్రశంసిస్తూ, "సోషల్ మీడియా రాణి అషు రెడ్డి," "వింటర్‌లో కూడా స్టైలిష్ లుక్" అంటూ కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ట్రావెల్ మూడ్‌లో అషుఉన్నతే తన పర్యటనను ఆనందంగా ఎంజాయ్ చేస్తోంది. అషు తన సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా తరచూ ఫ్యాషన్ స్టేట్మెంట్‌ను చూపిస్తూ, ఫాలోవర్స్‌ను అలరిస్తూ ఉంటుంది. ఆమె ప్రతీ ఫోటోలోనూ కనిపించే గ్లామర్, బోల్డ్ అటిట్యూడ్ అభిమానులను మరింతగా ఆకర్షిస్తోంది. మరి ఈ గ్లామరస్ పిక్స్‌తో అషు తన క్రేజ్‌ను ఇంకా ఏంతో పెంచుకుంటుందో చూడాలి, అలాగే సినీ అవకాశాలు ఏమైనా రాబట్టుకుంటుందోమో చూడాలి.



# ఎల్లో చీర కట్టులో ఈషా డబుల్ అందం



టాలీవుడ్ లో తెలుగు అమ్మాయిలకు హీరోయిన్‌గా అవకాశాలు రావడం కష్టంగా ఉన్న పరిస్థితుల్లో ఈషా రెబ్బా ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. సోషల్ మీడియా ద్వారా, యూట్యూబ్ ద్వారా పాపులారిటీని సొంతం చేసుకున్న ఈషా టాలీవుడ్‌లో అంతకు ముందు ఆ తర్వాత సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి పదేళ్లు అయినా ఇంకా మీడియం రేంజ్ హీరోలతో సినిమాల్లో నటిస్తూ, హీరోయిన్‌గా ఆఫర్ల కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంది. హీరోయిన్‌గా స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు రావడం కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం మాత్రం దక్కడం లేదు.

ముంబై ముద్దుగుమ్మలకు ఏమాత్రం తగ్గకుండా అందంగా ఉండే ఈషా రెబ్బా సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఆకట్టుకునే ఫిజిక్ తో పాటు, కెమెరా ముందు ఆమె నిల్చుంటే అతకు మించి అన్నట్లుగా అందంగా కనిపిస్తూ ఉంటుంది. అందుకే ఈషా రెబ్బా కి అవకాశాలు రాకపోవడం అన్యాయం అంటూ ఆమె ఫ్యాన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఉంటారు.

తాజాగా మరోసారి తన అందంను చూపిస్తూ సోషల్ మీడియా ద్వారా కుర్రకారు మతి పోగొట్టినంత పని చేస్తోంది.ఈసారి ఎల్లో చీర కట్టులో సింపుల్ అండ్ స్వీట్‌గా లూజ్ హెయిర్ తో మతి పోగొట్టే విధంగా మత్తు కల్లతో చూస్తూ ఈషా రెబ్బ కన్నుల విందు చేస్తోంది. క్లీ వేజ్ షో తో ఆకట్టుకున్న ఈషా రెబ్బవ కాదని మరోసారి తన అందం ఉత్తరాది ముద్దుగుమ్మలకు ఏమాత్రం తక్కునిరూపించేలా ఈ ఫోటోలు ఉన్నాయి.

ఇంత అందంగా ఉన్న ఈషా కి పాపం ఎందుకు ఆఫర్లు రావడం లేదని కొందరు కామెంట్స్ చేస్తే, తెలుగు అమ్మాయి కాకుండా ఉంటే ఈషాకి టాలీవుడ్ స్టార్ ఫిల్మ్ మేకర్స్ బ్రహ్మరథం పట్టే వారు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com